

భోగాపురం బాదుషా...
గ్రామీణ ప్రాంతంలో విపరీతమైన క్రేజ్
- పెళ్లిళ్లు, శుభకార్యాల్లో తప్పనిసరిగా వడ్డన - 8లో



తుఫాన్ ప్రభావంతో నేటి నుంచి పలు రైళ్లు రద్దు
- మూడు రోజులు ప్రయాణాలకు ఆటంకం - 8లో

పోలీసుల పరధ్యానం

- కూడళ్ల వద్ద కానరాని ట్రాఫిక్ కానిస్టేబుళ్లు
- సమీపానున్న చెట్టు కిందో, షాపు వద్దో కూర్చుని సెల్‌ఫోన్‌తో కాలక్షేపం
- హెల్మెట్ లేని వారిని ఫొటోలు తీయడంపైనే మరికొందరి దృష్టి
- వాహనాలకు అడ్డంగా పరుగులు
- ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంలో అలక్ష్యం
- ఇష్టారాజ్యంగా వాహనాల రాకపోకలు
- పెరుగుతున్న ప్రమాదాలు



ఫోర్ట్‌టౌన్ పోలీస్‌స్టేషన్ జంక్షన్‌లో సెల్‌ఫోన్ చూసుకుంటున్న కానిస్టేబుల్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నగరంలో ట్రాఫిక్ పోలీసులు కొందరు విధినిర్వహణలో పరధ్యానంగా ఉంటున్నారు. కూడళ్లలో వాహనాల రాకపోకలు సక్రమంగా జరిగేలా చూడాల్సింది పోయి, రోడ్డుపక్కకు వెళ్లి సెల్‌ఫోన్ చూసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. మరి కొందరు హెల్మెట్ లేకుండా వాహనం నడిపే వారిని సెల్‌ఫోన్‌తో ఫొటోలు తీయడంపైనే దృష్టి పెడుతున్నారు. దీంతో సిగ్నల్‌తో పనిలేకుండా వాహనాల రాకపోకలు ఇష్టారాజ్యంగా సాగిపోతున్నాయి. దీనివల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సవ్యంగా సాగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ విభాగంలో పనిచేసేవారు తమకు కేటాయించిన కూడలిలో ఉండి సిగ్నల్స్‌కు అనుగుణంగా వాహనాల రాకపోకలు జరిగేలా పర్యవేక్షించాలి. ఎవరైనా సిగ్నల్ జంపింగ్‌కు పాల్పడినట్టయితే వారి వాహనాలను ఫొటో తీసి ఈ-చలాన్ జారీ కోసం ఉన్నతాధికారులకు పంపించాలి. అయితే కొందరు హోంగార్డులు, కానిస్టేబుల్/హెడ్ కానిస్టేబుళ్లు బాధ్యతలను విస్మరించి సమీపంలో గల చెట్టు కింద లేదంటే దుకాణం వద్ద వెళ్లి కూర్చుని సెల్‌ఫోన్‌తో కాలక్షేపం చేసుకుంటున్నారు. తమ డ్యూటీ సమయం అయిపోగానే ఇంటికి వెళ్లిపోతున్నారు. మరి కొందరు సిబ్బంది ఎవరు హెల్మెట్ లేని వారిని, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపుతున్న వారిని గుర్తించడంపైనే దృష్టి పెడుతున్నారు. అలాంటివారు కనిపించగానే రోడ్డుకు అడ్డంగా వెళ్లి మరీ వారి ఫొటోలను తీస్తున్నారు. పోలీస్ యూనిఫారంలో ఉన్నాం కాబట్టి, వాళ్లే ఆగుతారనే భావనతో వాహనాలకు అడ్డంగా పరుగెత్తుతున్నారు.



మద్దిలపాలెం జంక్షన్ వద్ద కానిస్టేబుల్ లేకపోవడంతో రెడ్ సిగ్నల్ పడినా ఆగకుండా వెళుతున్న వాహనాలు



సత్యం జంక్షన్‌లో కానిస్టేబుల్ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వాహనాల రాకపోకలు

కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిబ్బంది కనిపించకపోవడంతో కొందరు ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతున్నారు. రెడ్‌సిగ్నల్ పడినా పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోతున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత సమీపంలో ఉన్న కానిస్టేబుల్ వచ్చి హడావుడి చేసి...తర్వాత మళ్లీ యథావిధిగా చెట్టు కిందకు చేరుతున్నారు. దీనిపై ట్రాఫిక్ ఉన్నతాధికారులకు కొంతమంది ఫిర్యాదులు చేయడంతో కొద్దిరోజుల కిందట అన్ని జంక్షన్లను తనిఖీ చేసి, రోడ్డు మధ్యన నిలబడి విధులు నిర్వర్తించని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోసారి కూడలిలో కాకుండా దూరంగా చెట్ల కింద కూర్చుని సెల్‌ఫోన్ మాట్లాడుతున్నట్టు కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అయినప్పటికీ సిబ్బంది తీరు మారకపోవడం విశేషం.

న్యూస్ బాక్స్

ఏయూ ఈసీ సమావేశం వాయిదా

విశాఖపట్నం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం పాలక మండలి (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) సమావేశం వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం బుధవారం ఉదయం సమావేశం జరగాల్సి ఉంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారని భావించారు. ఈసీ సభ్యునిగా ఉన్నత విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారి కూడా వస్తారని అధికారులు భావించారు. అయితే, ఈసీ సమావేశాన్ని వాయిదా వేయాల్సిందిగా మంగళవారం ఉన్నత విద్యాశాఖ అధికారుల నుంచి వర్సిటీ అధికారులకు ఆదేశాలు అందాయి. దీంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు సభ్యులకు సమాచారం అందించారు. ఈసీ సమావేశం వాయిదా పడడంతో వీసీ ఎంపిక మరింత జాప్యం జరిగే అవకాశం ఉందంటున్నారు.

విశాఖ డిస్టిలరీలో సీఐడీ సోదాలు

అనకాపల్లి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లా కశింకోట మండలం సుందరయ్యపేటలో గల విశాఖ డిస్టిలరీలో సీఐడీ అధికారుల బృందం మంగళవారం సోదాలు నిర్వహించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన మద్యం అమ్మకాలపై ఆరోపణల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సీఐడీ తనిఖీలు చేపట్టింది. ఇందులో భాగంగా సీఐడీ విశాఖ అదనపు ఎస్పీ ప్రేమ్‌కాజల్ నేతృత్వంలో అధికారుల బృందం ఉదయం 9.30కు విశాఖ డిస్టిలరీకి చేరుకుని సోదాలు ప్రారంభించింది. ఈ డిస్టిలరీకి గత ప్రభుత్వం జారీచేసిన మద్యం తయారీ అనుమతులను, ఇతరత్రా లావాదేవీల రికార్డులను బృందం క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. ఏ సంవత్సరంలో ఎంత మొత్తం మద్యం తయారు చేశారు, ఏఏ తేదీల్లో లావాదేవీలు సాగాయి, మద్యం దుకాణాలకు ఎంత సరఫరా చేశారు అనే వివరాలను సేకరించినట్టు సమాచారం.

ఉక్కులో వీఆర్ఎస్!

15 ఏళ్ల సర్వీస్, 45 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారికి మాత్రమే అవకాశం

- 29వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచన
- ...అయితే ఇదంతా సర్వే మాత్రమేనని మరోవైపు నాటకం
- పరిహారం గురించిన ఊసు లేదు



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఆది నుంచి ప్రచారం జరుగుతున్నట్టుగానే కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం స్టీల్ ప్లాంటులో ఉద్యోగుల సంఖ్యను తగ్గించడానికి వలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ (వీఆర్ఎస్)ను మంగళవారం ప్రకటించింది. ఇది కేవలం రెగ్యులర్ ఉద్యోగులు అంటే ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేసింది. కాంట్రాక్టు కార్మికులు ఎవరూ దీని పరిధిలోకి రారు. ఈ పథకానికి కొన్ని నిబంధనలు కూడా విధించింది.

వీఆర్ఎస్ కావాలని కోరుకునే ఉద్యోగి కనీసం 15 ఏళ్ల సర్వీసు పూర్తిచేసి ఉండాలి. ఈ ఏడాది సెప్టెంబరు 30వ తేదీ నాటికి 45 ఏళ్ల వయస్సు ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఎంప్లాయీ పోర్టల్ సపోర్ట్ సిస్టమ్ ద్వారా సమ్మతి తెలపాలని సూచించింది. ఇవన్నీ ఈ నెల 29వ తేదీలోపే జరిగిపోవాలని సూచించింది. అయితే దీనిని వీఆర్ఎస్ దరఖాస్తుగా పరిగణించలేమని స్పష్టంచేసింది. ఇది కేవలం సర్వే మాత్రమేనని వివరించింది. ఎంతమంది

... మిగతా 6వ పేజీలో

2,500 మందిని తగ్గించాలని యోచన

ప్రస్తుతం ప్లాంటులో ఉన్న ఉద్యోగులను 33 శాతం తగ్గించాలని ఉక్కు మంత్రిత్వ శాఖ చాలాకాలంగా చెబుతోంది.ముడిపదార్థాల కొనుగోలుకు కూడా నిధులు లేని సంస్థలో పనిచేస్తే భవిష్యత్తు ఉండదని యువ ఉద్యోగులు చాలా మంది ఇతర సంస్థల్లో అవకాశాలు చూసుకొని వెళ్లిపోతున్నారు. మరికొందరు పనిచేసినా జీతాలు ఇవ్వడం లేదని, ఆరోగ్యం పాడైపోతున్నదని ముందే 'సిక్' పేరుతో శాశ్వత సెలవు తీసుకుంటున్నారు. ఏడాదికి వేయిమందివరకు రిటైర్ అయిపోతున్నారు. ఇప్పుడు మిగిలిన వారిలో కనీసం 2,500 మందిని వీఆర్ఎస్ ద్వారా ఇళ్లకు పంపాలని ప్రణాళిక సిద్ధం చేశారు. దీని కోసం కేంద్రం రూ.1,445 కోట్ల నిధులను ఎనిమిది నెలల క్రితమే కేటాయించి పెట్టింది. ప్లాంటు గడ్డు పరిస్థితుల్లో ఉందని, బొగ్గు కొనడానికి కూడా డబ్బులు లేవని తెలిసినా పైసా విదల్చని కేంద్రం వీఆర్ఎస్‌కు మాత్రం దాదాపుగా రూ.1,500 కోట్లు ఇవ్వడానికి సిద్ధపడడాన్ని ఉద్యోగ వర్గాలు తప్పుపడుతున్నాయి. విశాఖపట్నం స్టీల్‌ప్లాంటును పూర్తి సామర్థ్యంతో నడిపే ఆలోచన ఉక్కు మంత్రిత్వ శాఖకు లేదని, అందుకే ఉద్యోగుల సంఖ్యను తగ్గించేస్తున్నదని ఆరోపిస్తున్నారు.

మహాశక్తిపై కసరత్తు

పథకం కింద దీపావళి నుంచి అర్హులైన వారికి ఉచిత సిలిండర్లు

- ఏడాదికి మూడు...
- జిల్లాలో మొత్తం గ్యాస్ కనెక్షన్లు 9,05,661
- దీపం కనెక్షన్లు 1,31,749, ఉజ్వల కనెక్షన్లు 15,320

విశాఖపట్నం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): 'కూటమి' ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల్లో 'మహాశక్తి' పథకం ఒకటి. ఈ పథకం కింద పేద మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని ప్రకటించింది. ఈ ఏడాది దీపావళి నుంచి పథకం అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో సమావేశమై చర్చించారు.

'మహాశక్తి' పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచిత సిలిండర్ తీసుకోవచ్చు. సిలిండర్ డెలివరీ సమయంలో మొత్తం సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. సిలిండర్‌కు సంబంధించి కేంద్రం ఇచ్చే సబ్సిడీ పోను మిగిలిన మొత్తం రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల్లో లబ్ధిదారుని ఖాతాకు జమ చేస్తుంది. ప్రస్తుతం విశాఖలో గ్యాస్ సిలిండర్ ధర



రూ.811. కేంద్రం ఇచ్చే సబ్సిడీ రూ.3.95. ఇది మినహాయిస్తే రూ.807 లబ్ధిదారుడికి అందుతుంది.

ఇదిలావుండగా విశాఖ జిల్లాలో అన్ని కేటగిరీల్లో కలిపి 9,05,661 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. బియ్యం కార్డులు 5,29,054 ఉన్నాయి. నగరం, గ్రామీణ ప్రాంతాల్లో 3,76,607 గ్యాస్ కనెక్షన్లు ఉన్న

... మిగతా 6వ పేజీలో

జల వనరుల నిర్వహణ, సంరక్షణలో విశాఖకు జాతీయ అవార్డు

మహారాణిపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జల వనరుల నిర్వహణ, సంరక్షణలో 2023 సంవత్సరానికిగాను సౌత్ జోన్ విజేతగా ఆంధ్రప్రదేశ్ నుంచి విశాఖ జిల్లా ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్ అవార్డును స్వీకరించారు. కలెక్టర్‌తోపాటు తూర్పు నౌకాదళం పాలనాధికారి టీఎస్ఎన్ రత్నకుమార్ అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, పలువురు కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు జాతీయ స్థాయి అవార్డు రావడం వెనుక పలు శాఖల కృషి ఉందని కలెక్టర్ హరేంధిర్ ప్రసాద్ పేర్కొన్నారు. జల వనరులు, మైక్రో ఇరిగేషన్, ఉద్యానవన, అటవీ శాఖలు, జీవీఎంసీ పబ్లిక్ హెల్త్, కాలుష్య నియంత్రణ మండలి, ఉపాధి హామీ పథకం అమలు చేసే డ్వామా, విద్య, వైద్య శాఖల పాత్రను గుర్తుచేశారు. జిల్లాకు అవార్డు రావడానికి గత కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున్, ఆయా శాఖల అధికారుల కృషి ఉందని కొనియాడారు.



న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్

వేతన వెతలు

- ఏడాది కిందట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్లాస్-4 ఉద్యోగుల నియామకం
- జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో ప్రక్రియ
- ఇప్పటివరకూ ఒక్క నెల జీతం కూడా అందని వైనం
- వైసీపీ ప్రభుత్వ నిర్వాకమే కారణం
- ఆరోగ్య శాఖలో కాకుండా అవుట్‌సోర్సింగ్ సర్వీసెస్‌లో చేర్చిన వైనం
- ఇప్పుడు ఆ కార్పొరేషనే రద్దు

విశాఖపట్నం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి):

వైద్య, ఆరోగ్య శాఖలో ఏడాది కిందట చేరిన పలువురికి ఇప్పటికీ జీతాలు చెల్లించడం లేదు. వేతనాలను చెల్లించాలంటూ ఉన్నతాధికారులు, ప్రభుత్వ పెద్దల చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం కనిపించడం లేదని వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వివిధ కేడర్లకు చెందిన 14 మంది సిబ్బంది ఉండాలని గత వైసీపీ ప్రభుత్వం నిర్దేశించింది. అందుకు అనుగుణంగా 2022లో పలు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. ఆ నోటిఫికేషన్ ప్రకారం చివరి కేడర్ అయిన క్లాస్-4 ఉద్యోగులుగా ఉమ్మడి విశాఖ జిల్లాలోని అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎఫ్ఎన్‌వో, ఎంఎన్‌వో,

... మిగతా 6వ పేజీలో

చెత్తాచెదారాల తొలగింపు



చెత్త తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

భీమునిపట్నం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : భీమిలి పట్టణంలోని పలు చోట్ల పేరుకుపోయిన చెత్తాచెదారాలను మంగళవారం జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది తొలగించారు. 'భీమిలిలో పారిశుధ్య లోపం' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి స్పందించిన జీవీఎంసీ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకున్నారు. జోన్-1 జడ్సీ ప్రేమప్రసన్నవాణి ఆదేశాలతో శానిటరీ సూపర్‌వైజర్ శర్మ, పీహెచ్ మేస్త్రీ రేగాని రవి ఆధ్వర్యంలో సిబ్బంది కృష్ణాకాలనీ, యాత కుమ్మరిపాలెం, కన్యకాపరమేశ్వరి ఆలయం రోడ్డు, శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం తదితర రహదారులలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించారు.

నూతన కార్యవర్గం


అధ్యక్షుడు సత్యారావు

భీమునిపట్నం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బోయవీధి మత్స్యకార కో-ఆపరేటివ్ సొసైటీ నూతన అధ్యక్షుడిగా వాడమొదలు సత్యారావు ఎన్నికయ్యారు. మంగళవారం మత్స్యశాఖాధికారుల సమక్షంలో సొసైటీ 2024-29 కాలపరిమితికి నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. మత్స్యశాఖ నుంచి ఎన్నికల అధికారిగా బి.మురళి సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా సత్యారావు, ఉపాధ్యక్షుడిగా తెడ్డు రామదాసు, డైరెక్టర్లుగా కొక్కిరి నూకరాజు (చంటి), తెడ్డు సింహాద్రి, కాసరపు ఎల్లాజి, కదిరి ఎల్లయ్య, కె.తాతారావులు ఎన్నికయ్యారు.

23 నుంచి గ్రామసభలు

పద్మనాభం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన భూముల రీసర్వే నిర్వహించిన రెవెన్యూ గ్రామాలలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ఈ నెల 23 నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు తహసీల్దారు కె.ఆనందరావు తెలిపారు. రీ-సర్వే పూర్తయిన 17 గ్రామాల్లో ఈగ్రామసభలను నిర్దేశించిన తేదీలు, ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు శిర్లపాలెం విద్యార్థులు

ఆనందపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉమ్మడి జిల్లా లంకెలపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన అండర్-14 జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో మండలంలోని శిర్లపాలెం హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ మంచి కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన ఆర్.శృతిక, ఆర్.హర్షిని, ఎస్.పవిత్రలు నవంబరు ఎనిమిది నుంచి పదో తేదీ వరకు గుంటూరు జిల్లా కారంపూడిలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారని పీడీ బి.సత్యం తెలిపారు. అదేవిధంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో మండలంలోని శొంఠ్యాంలో ఉన్న శ్రీవెంకట్ విద్యాపీఠ్ విద్యార్థి యశ్వంత్ బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. వచ్చే నెల ఆరు నుంచి తొమ్మిది వరకు జమ్ము కశ్మీర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో యశ్వంత్ పాల్గొంటాడని పేర్కొన్నారు.

కొమరం భీమ్‌కు నివాళి

సాగర్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ (టీసీఆర్ అండ్ టీఎం) రుషికొండ కార్యాలయంలో మంగళవారం కొమరం భీమ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ చిత్రపటానికి టీసీఆర్ అండ్ టీఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రాణిమంద పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గిరిజన భవన్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా సింహాద్రి అప్పన్నస్వామి నిత్యకల్యాణం


ఉభయదేవేరులతో సింహాచలేశుడు

సింహాచలం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆర్జిత నిత్య కల్యాణాన్ని మంగళవారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వేకువజామున సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు యథావిధిగా జరిపాక ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. అనంతరం భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలు, షోడశోపచారాలు సమర్పించి ఆగమశాస్త్ర కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

ఫుట్‌ఓవర్ బ్రిడ్జి శంకుస్థాపనకే పరిమితమా?

- గత జనవరిలో భూమిపూజ
- పది నెలలు కావస్తున్నా ప్రారంభం కాని పనులు
- తరచూ రోడ్డు ప్రమాదాల బారిన చంద్రపాలెం జడ్పీ హైస్కూలు విద్యార్థులు

మధురవాడ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద మధురవాడలో నిర్మించడానికి ప్రతిపాదించిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జి పనుల ప్రతిపాదన మరుగున పడింది. ఇక్కడ


చంద్రంపాలెం జడ్పీ ఉన్నతపాఠశాల


హైవేపై ఏర్పాటు చేస్తామన్న నమూనా వంతెన

ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలలో చదివే అధిక శాతం విద్యార్థులు జాతీయ రహదారి దాటుకొని స్కూలుకు వెళ్ళాల్సి ఉంటుంది.

ఇది చాలా ప్రమాదకరం. గతంలో ఇక్కడ చాలా సార్లు ప్రమాదాలు జరిగి ఎందరో విద్యార్థులు గాయపడ్డారు. విద్యార్థులు జాతీయరహదారి దాటకుండా ఉండడానికి వీలుగా జీవీఎంసీ రూ.2 కోట్లు అంచనాతో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఈ ఏడాది జనవరిలో చంద్రంపాలెం పాఠశాల వద్ద వైసీపీ ప్రభుత్వ హయాంలో వైవీ సుబ్బా రెడ్డి భూమి పూజ చేశా రు. ఈ పనులను ఒక ప్రైవేటు కంపెనీ చేపట్టింది. భూమిపూజ అనంతరం సర్వే చేసి జాతీయరహదారికి ఇరువైపులా రెండు రేకుల షెడ్లు నిర్మించారు. అంతకుమించి ఈపనులు ముందుకు కదల్లేదు. భూమిపూజ అనంతరం నిర్మాణాన్ని చేపట్టిన కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ రెండునెలల్లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామన్నారు. కానీ ఇప్పటికి పది నెలలు గడిచినా పనులు 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే..' చందంగా ఉంది. ఇంతలో రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. కనీసం ఈ ప్రభుత్వ హయాంలోనైనా ఇక్కడ ప్రధానమైన ఈ సమస్య తీరేలా ఇక్కడ ఫ్లై ఓవర్ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై జిమ్సర్ అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న జిమ్సర్ ప్రొఫెసర్లు, విద్యార్థులు

ఎండాడ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : రొమ్ము క్యాన్సర్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) ప్రాంగణంలో వైద్య విద్యార్థులు మంగళవారం రొమ్ము క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిమ్సర్ ఆస్పత్రి జనరల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిమ్సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నిర్మూలన సాధ్యమన్నారు. ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ కార్తీక్‌చంద్ర రొమ్ము క్యాన్సర్ చికిత్స విధానంలో వస్తున్న నూతన పరిజ్ఞానాన్ని వివరించారు. విద్యార్థులకు రొమ్ము క్యాన్సర్‌పై క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిమ్సర్ డీన్ డాక్టర్ ఎస్పీ రావు, జిమ్సర్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వసంత కుమార్, జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ జె. లక్ష్మణరావు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కృషి : ఎమ్మెల్యే గంటా


ఎమ్మెల్యే గంటాను సత్కరిస్తున్న అధికారులు

కొమ్మాది, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపథంలో నడిపించేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం జీవీఎంసీ ఆరో వార్డులోని భాస్కర లే అవుట్, తులసీనగర్ ప్రాంతాల్లో బాస్కర లే అవుట్, తులసీనగర్ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, కల్వర్టులు, తారురోడ్డు, కొమ్మాదిలోని సామాజిక భవనానికి ప్రహరి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.66.45 లక్షలతో ఈ పనులు చేయనున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం రూ.13 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అగాథంలోకి నెట్టిందని, ఆ దశలో అధికారం చేపట్టిన చంద్రబాబు ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. త్వరలో భీమిలి నియోజకవర్గంలో టీసీఎస్‌తో పాటు మరిన్ని ఐటీ కంపెనీలు ఏర్పాటు కానున్నాయన్నారు. ఈ నెల 25న భీమిలిలో జిల్లా స్థాయి అధికారులతో అభివృద్ధిపై చర్చించేందుకు సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. అనంతరం గంటాను జోన్-2 కమిషనర్ సి.సింహాచలం, ఈఈ తదితరులు గంటాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ భీమిలి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, నేతలు డి.శ్రీనివాసరావు, గరే గురునాథ్, గొలగాని సన్యాసిరావు, లొడగల జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ధరల పెరుగుదలను నియంత్రించండి : సీపీఐ



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నేతలు

మధురవాడ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ధరలు పెరుగుదల తీవ్రమైన సమస్యగా మారిందని సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ళ పైడిరాజు అన్నారు. నిత్యావసర సరకుల ధరల పెరుగుదలకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం 7వ వార్డు పరిధి మల్లయ్యపాలెంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ నిత్యావసర సరకుల ధరలు పెరిగిపోవడం వల్ల సామాన్యులు అవస్థలు పడుతున్నారన్నారు. పేదల బాధలను పట్టించుకోవడానికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టపడడం లేదని విమర్శించారు. వెంటనే నిత్యావసర ధరలను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయోధ్యనగర్, కొత్తపాలెం, మల్లయ్యపాలెంలో ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు పలువురు పాల్గొన్నారు.

అప్పన్న ఆలయంలో వర్షపు నీరు లీకేజీలపై దృష్టి

పురాతన పద్ధతిలో చర్యలు చేపట్టాలని భావిస్తున్న అధికారులు!

సింహాచలం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): వర్షం కురిస్తే చాలు సింహాద్రి అప్పన్న స్వామి ఆలయంలో లీకేజీలతో ఎక్కడికక్కడ నీరు కారిపోతుంది. కొన్ని దశాబ్దాలుగా ఈ సమస్య పరిష్కారానికి దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు శాండ్ బ్లాస్టింగ్, ప్రత్యేక కాంక్రీట్ వంటి ప్రక్రియలకు లక్షలాది రూపాయలు వెచ్చించినా అది నిరుపయోగంగానే మారుతుంది. దీంతో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ మునిరత్నం రెడ్డి సూచనల మేరకు పుణెకు చెందిన ఆ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ జమీల్, వెంకటేశ్వరా ట్రస్టీ బి.వెంకటేశ్వరరావుతో కలిసి సింహాచలం చేరుకున్నారు. ఆలయ పైకప్పునకు వెళ్లి వర్షపు నీరు లీక్ అవ్వడానికి గల కారణాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. గతంలో దేవస్థానం అధికారులు ఆలయ పైకప్పుపై చేపట్టిన కాంక్రీట్ పనుల కారణంగానే నీరు కారుతున్నట్టు ప్రాథమికంగా నిర్ధారించినట్టు తెలిసింది. ఇప్పటికే శ్రీశైలం ఆలయ పైకప్పుపై 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కూడా వర్షపు నీరు లీక్ అవ్వకుండా జమీల్ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. అదేవిధంగా సింహాచల దేవాలయం పైనా సుమారు 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో తాజాగా మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం కొన్ని దశాబ్దాల క్రితం మన పల్లెల్లో ఇళ్ల నిర్మాణాల సమయంలో వినియోగించిన గానుగ సున్నం, బెల్లం, తదితర కొన్నింటిని కలిపిన మిశ్రమంతో వర్షపు నీరు లీక్ అవ్వకుండా నివారించవచ్చునని జమీల్ భావించారు. ఈ ప్రక్రియతోనే ప్రస్తుతం శ్రీశైలంలో పనులు చేస్తున్నట్టు, ఆ విధానాన్నే సింహాచల దేవాలయంలో కూడా అవలంబించేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలుస్తోంది. కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ఏఈ కిశోర్, సింహాచల దేవస్థానం ఈఈలు రాంబాబు, శ్రీనివాసరాజు, ఏఈ బాబ్జీ, స్థానాచార్యులు డాక్టర్ టీడీ రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.


సింహాచల అప్పన్న ఆలయ పైకప్పును పరిశీలిస్తున్న అధికారులు



నాణేలను అందచేస్తున్న ఇండియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ అవదేష్‌కుమార్

'పది నాణేలపై వదంతులు నమ్మొద్దు'

సీతమ్మధార, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): పది రూపాయల నాణేలు చెల్లవనేది వదంతి మాత్రమేనని, ఎలాంటి లావాదేవీలకైనా వీటిని వాడవచ్చని ఇండియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్ స్పష్టంచేశారు. సీతంపేటలోని ఇండియన్ బ్యాంకులో పదిరూపాయల నాణేలపై అవగాహన ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్ ఖాతాదారులకు పది రూపాయల నాణేలను అందజేశారు. ఈ నాణేలు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టప్రకారం రూపొందించి చలామణీలోకి తెచ్చిందన్నారు. ఎలాంటి అపోహలు వద్దని, చలామణీ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న వీఎంఆర్డీఏ కమిషనర్



సింహాచలం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): సింహాద్రి అప్పన్న స్వామిని మంగళవారం వీఎంఆర్డీఏ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ దంపతులు దర్శించుకున్నారు. ఆయనకు ప్రోటోకాల్ ఏఈవో రాంబాబు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నాక విశ్వనాథన్ గోత్రనామాలతో అంతరాలయంలో ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు అష్టోత్తర శతనామార్చన చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి అమ్మవారి దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనాలు, అధికారులు స్వామివారి ఫొటోను, ప్రసాదాలను ఆయనకు అందజేశారు.

అమనాంలో పొలం పిలుస్తోంది'

భీమునిపట్నం (రూరల్), అక్టోబర్ 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అమనాం గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ, మత్స్యశాఖ, ఉద్యానవన శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలకు సంబంధించిన అంశాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సూర్యనారాయణరాజు, వ్యవసాయశాఖ అధికారి కోమలి, రైతు సేవా కేంద్రానికి చెందిన భువన ప్రత్యూష, మార్కెటింగ్ అధికారి మీరాబాయి, తదితరులు పాల్గొన్నారు.

వేతన వెతలు

... 5వ పేజీ తరువాయి

ఎస్ఏడబ్ల్యు (శానిటరీ అటెండర్ కమ్ వాచ్‌మెన్)గా 54 మంది చేరారు. ఈ ఎంపిక ప్రక్రియ జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో సాగింది. పదో తరగతి మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం భర్తీచేశారు. గత ఏడాది సెప్టెంబరులో వీరంతా విధుల్లో చేరారు. పదమూడు నెలలు పూర్తయింది. అయితే, ఇప్పటివరకూ సదరు ఉద్యోగులకు ఒక్క నెల వేతనం కూడా అందలేదు. ఈ సమస్యపై అప్పట్లో మంత్రులు, ఉన్నతాధికారులను కలిశారు. ఫైల్ ఆరోగ్యశాఖ వద్ద ఉందని కొన్నాళ్లు, కలెక్టరేట్‌లో పెండింగ్‌లో ఉందని మరికొన్నాళ్లు చెబుతూ వచ్చారు. ఈలోగా ఎన్నికలు వచ్చాయి.

కార్పొరేషన్‌లో చేర్చిన గత ప్రభుత్వం

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ నోటిఫికేషన్ ప్రకారం జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో ఎఫ్ఎన్‌వో, ఎంఎన్‌వో, ఎస్ఏడబ్ల్యుల నియామక ప్రక్రియ సాగింది. వీరిని ఆరోగ్య శాఖకు అటాచ్ చేసి ఉంటే జీతాలు అక్కడి నుంచి చెల్లించేవారు. కానీ, వైసీపీ ప్రభుత్వం వీరిని ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్‌సోర్స్‌డ్ సర్వీసెస్‌లో చేర్చింది. దీంతో వారి జీతాలు ఆ కార్పొరేషన్ నుంచి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జీతాలను చెల్లించలేదు. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ కార్పొరేషన్‌ను పూర్తిగా క్లోజ్ చేసింది. దాంతో తమ పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదని వారంతా ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రెండు వారాల కిందట కలెక్టర్‌ను కలిశారు. ఇటీవల మంగళగిరిలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కలిసి తమ ఇబ్బందులను వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించారని, ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడి జీతాలు చెల్లించేలా చూస్తామని హామీ ఇచ్చారని లక్ష్మణ్ అనే ఉద్యోగి వెల్లడించారు.

ప్రాథమిక అక్షరాస్యతపై అవగాహన

ఆనందపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ (అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) పథకంపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో డాక్టర్ జానకి మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020కి అనుబంధంగా ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక, నిరంతర విద్యను ప్రజలకు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ పథకం కింద 15 ఏళ్లు, పైబడిన వారికి ప్రాథమిక, సాంకేతిక విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం గ్రామాల్లో వీఏవోలు అభ్యాసకులను ఎంపిక చేసి, ప్రతి వీఏవోకు పదిమందిని అభ్యాసకులుగా తీర్చిదిద్దడానికి కేటాయించడం జరుగుతుందన్నారు. అలాగే అభ్యాసకులకు శిక్షణ ఇవ్వడానికి వలంటీరును నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి సత్యనారాయణ, వెలుగు ఏపీఎం ఆదినారాయణ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతుని పవిత్రోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు

పద్మనాభం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలోని అనంతపద్మనాభుని దేవస్థానంలో ఈనెల 27 నుంచి నిర్వహించనున్న పవిత్రోత్సవాల కరపత్రాలను భీమిలి శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈనెల 27 నుంచి 30 వరకు స్వామి వారి పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్ణయించిన నేపథ్యంలో ఉత్సవ వివరాలను తెలిపే కరపత్రాలను ఆయన ఆవిష్కరించి అందరికీ అందజేశారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు కె.దామోదరరావు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు నగేష్‌కుమార్, పీవీ రమణ, ఇతర నాయకులు శ్రీరామమూర్తి, నారాయణమూర్తి, బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు మహేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పైడినాయుడు, సన్యాసిరావు, పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మరిడిమాంబ అమ్మవారి ఉత్సవాలు


ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వేషధారణలు

భీమునిపట్నం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : స్థానిక మరిడిమాంబ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పట్టణంలోని నాగవంశీయుల ఆరాధ్యదేవత మరిడిమాంబ అమ్మవారి తొలేళ్ల ఉత్సవాలు సోమవారం అర్ధరాత్రి ఘనంగా ప్రారంభమైంది.

ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాళ్లవీధిలో వున్న అమ్మవారి చదురుపట్టు నుంచి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మంగళవారంసాయంత్రం అమ్మవారిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త గాడు అప్పలనాయుడు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కంటుభుక్త ముత్యాలరావు, ప్రధాన కార్యదర్శి గాడు సన్యాసినాయుడు, కోశాధికారి సంకురుబోతు సూరిబాబు, గౌరవ సలహాదారులు కంటుభుక్త రామానాయుడు, మొకర నీలకంఠం, ఉపాధ్యక్షులు అప్పికొండ నూకరాజు, సంయుక్త కార్యదర్శి ఎల్.గణపతిరావు తదితరులు పాల్గొన్నారు. కాగా రాత్రి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

ఉక్కులో వీఆర్ఎస్!

... 5వ పేజీ తరువాయి

నుంచి స్పందన వస్తుందో తెలుసుకోవడానికి, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవడానికి చేపట్టిన ప్రక్రియగా పేర్కొంది.

వీఆర్ఎస్ తీసుకుంటే ఏమి ఇస్తారు?

యాజమాన్యం చెప్పినట్టుగా విని వీఆర్ఎస్ తీసుకుంటే ఉద్యోగులకు ఏమి వస్తుందో స్పష్టత ఇవ్వలేదు. అయితే ఇటీవల గుజరాత్‌లోని ఒక ప్రభుత్వ రంగ సంస్థలో వీఆర్ఎస్‌కు ఇచ్చినట్టుగానే ఇక్కడ కూడా ఇస్తారని ప్రచారం జరుగుతోంది.

- వీఆర్ఎస్ తీసుకునే ఉద్యోగి ఎన్ని సంవత్సరాల సర్వీసు పూర్తిచేశాడో లెక్కించి, ఏడాదికి 35 రోజుల జీతం చొప్పున ఇస్తారు.
- వీఆర్ఎస్ తీసుకున్న తేదీ నుంచి సదరు ఉద్యోగి పదవీ విరమణ తేదీ వరకు ఎన్ని సంవత్సరాలు మిగిలి ఉన్నాయో...ఏడాదికి 25 రోజుల వేతనం చొప్పున ఇస్తారు.
- ఉద్యోగికి ఇచ్చే నష్టపరిహారం కనీస మొత్తం రూ.25 వేలు ఉంటుంది. మొత్తం అన్ని లెక్కలు వేసి 250 రోజుల వేతనం ఇస్తారు. ఈ రెండింటిలో ఏది ఎక్కువైతే అది అందజేస్తారు.
- అయితే ఉద్యోగికి పరిహారంగా వచ్చే మొత్తం...అతడికి మిగిలిన సర్వీసులో ప్రస్తుత కేడర్ ద్వారా వచ్చే జీతానికి మించకుండా చూస్తారు.
- వీఆర్ఎస్ పథకానికి లెక్కించే జీతంలో బేసిక్ పే, కరువు భత్యం మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. నెలకు 30 రోజుల చొప్పున లెక్కిస్తారు.

మహాశక్తిపై కసరత్తు

... 5వ పేజీ తరువాయి

కుటుంబాలకు బియ్యం కార్డులు లేవు. ఇక విశాఖ జిల్లాలో అన్ని చమురు కంపెనీలకు సంబంధించి 55 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. వీటి పరిధిలో సాధారణ గ్యాస్ కనెక్షన్లు 8,90,341 ఉన్నాయి. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లోని ఐదు ఏజెన్సీల పరిధిలో సింగిల్ సిలిండర్లు ఉన్నవి 2,988, డబుల్ సిలిండర్లు ఉన్న కనెక్షన్లు 39,356 ఉన్నాయి. నగరంలో సింగిల్ సిలిండర్లు ఉన్నవి 2,21,616, డబుల్ సిలిండర్లు ఉన్న కనెక్షన్లు 4,94,632 ఉన్నాయి. దీపం పథకం కింద గ్రామీణ ప్రాంతంలో 7,632, నగరంలో 1,24,117 కనెక్షన్లు ఉన్నాయి. కేంద్రం అందించే ఉజ్వల పథకం కింద జిల్లాలో 15,320 కనెక్షన్లు ఉన్నాయి. వీరికి మాత్రం ప్రతి సిలిండర్‌పై కేంద్రం రూ.300 సబ్సిడీ ఇస్తోంది. 'మహాశక్తి' పథకం లబ్ధిదారులు ఈనెల 24వ తేదీ నుంచి సిలిండర్ బుక్ చేసుకోవచ్చునంటున్నారు. అయితే లబ్ధిదారులపై ఇంకా పూర్తిస్థాయిలో స్పష్టత రావాల్సి ఉంది.

మత్స్యకారులకు రూ.17.8 లక్షల విలువైన ఇంజన్లు పంపిణీ


మత్స్యకారులకు ఇంజన్లను అందజేస్తున్న మత్స్యశాఖ జేడీ విజయ

భీమునిపట్నం (రూరల్), అక్టోబర్ 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగమయ్యపాలెం గ్రామానికి చెందిన 20 మంది మత్స్యకారుల పడవలకు రూ.17.8 లక్షల విలువైన ఇంజన్లను మంగళవారం మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ జి.విజయ పంపిణీ చేశారు. దీవీస్ ఆర్థిక సాయంతో అందించిన ఈ ఇంజన్లకు సంబంధించిన విధి విధానాలను ఆమె వివరించారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లేటప్పుడు మత్స్యకారులు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, టీడీపీ మండల అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, మత్స్యశాఖ అధికారులు విజయకృష్ణ, ఉమా మహేశ్, దీవీస్ అధికారులు సురేశ్‌కుమార్, నరసింహ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

☛ సంక్షిప్తంగా..

అన్నసమారాధన



అన్నసమారాధన ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : స్థానిక టీఐసీ పాయింట్ వద్ద దుర్గాదేవి నవ రాత్రుల్లో భాగంగా మంగళవారం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 12వ వార్డు ఇన్‌చార్జ్ ఒమ్మి అప్పలరాజు, వార్డు అధ్యక్షుడు గాడి సత్యం, ఆదాడ సన్యాసిరావు, ముగడ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలై రైళ్లకు ఫుల్ డిమాండ్

విశాఖపట్నం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : శబరిమలై యాత్రలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎర్నాకులం వెళ్లే రైళ్లకు డిమాండ్ ఏర్పడింది. విశాఖ నుంచి శబరిమలైకు కొల్లాం ఎక్స్‌ప్రెస్ (18567) మినహా మరో శాశ్వత రైలు లేదు. నవంబరు 16 నుంచి మండల దర్శనాలుప్రారంభం కానున్న నేపథ్యంలో మరింత డిమాండ్ ఏర్పడే అవకాశాలున్నాయి.

జనవరి 16 వరకు విశాఖ-కొల్లాం ఫుల్

విశాఖ నుంచి కొల్లాం నడిచే రైలుకు జనవరి 16 వరకు అన్ని బెర్తులు నిండిపోయాయి. ప్రతి బుధవారం నడిచే ఈ రైలుకు నవంబరు 13 నుంచి బెర్తులు ఫుల్ అయిపోయాయి. ఇక బొకారో ఎక్స్‌ప్రెస్, టాటా-ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్‌లకు జనవరి 11 వరకు బెర్తులు నిండిపోయాయి. డిబ్రుగర్-కన్యాకుమారి వివేక్ ఎక్స్‌ప్రెస్ కు (22504) బెర్తులు లేకపోవడంతో కొన్నితేదీల్లో రిగ్రెట్ ఏర్పడింది. ప్రతి సోమ, బుధవారాలు నడిచే షాలిమార్-త్రివేండ్రం (22642), ప్రతి శుక్ర, శనివారాలు నడిచే పాట్నా-ఎర్నాకులం (22644)తో పాటు ప్రతి గురువారం నడిచే షాలిమార్-నాగర్‌కోయిల్ గురుదేవ్ (12660), ప్రతి శనివారం నడిచే సిలిచర్-త్రివేండ్రం (12508), ప్రతి మంగళవారం నడిచే హటియా-ఎర్నాకులం (22837)కు జనవరి11 వరకు బెర్తులు నిండిపోయాయి.ఈ నేపథ్యంలో ప్రత్యేక రైలు ప్రవేశపెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

క్యాడెట్లకు పతకాలు

విశాఖపట్నం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): బెంగళూరులో జరిగిన అఖిల భారత వాయు సైనిక శిబిరంలో జరిగిన వివిధ పోటీల్లో బుల్లయ్య కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు పతకాలు సాధించారు. రేడియో కంట్రోల్ ఏరోబిక్స్ ఈవెంట్‌లో కేడెట్ ఎస్.నవీన్ రజత పతకం, స్కీట్ షూటింగ్‌లో ఎస్.భవ్య హరిణి కాంస్య పతకం సాధించారు. ఏరో మోడలింగ్ కంట్రోల్‌లైన్ ఆరోబిక్స్‌లో బి.మౌళి ప్రతిభ కనబరిచాడు. ఆంధ్ర, తెలంగాణ కేడెట్లకు కమాండర్‌గా సీనియర్ అండర్ ఆఫీసర్ కె.భాగ్యలక్ష్మివ్యవహరించారు.

సినిమా గైడ్

- **వేట్టయాన్ :** సంగం, రమాదేవి, వెంకటేశ్వర, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్, లక్ష్మి (గాజువాక), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), తాత (తగరపువలస)
- **విశ్వం :** మెలోడి, శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, శ్రీలక్ష్మీ నరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాల పట్నం),మోహిని కాంప్లెక్స్, లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **జనక అయితే గనక :** శారద, కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్ (గాజువాక), గణేష్ (తగరపువలస)
- **మా నాన్న సూపర్‌హీరో :** గోకుల్, మౌర్య (గోపాలపట్నం), విశేష్ (గాజువాక)
- **శ్వాగ్ :** శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నటరాజ్-2 (పెందుర్తి), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక)
- **దేవర :** జగదాంబ, శరత్, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), కన్య కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), రాములమ్మ (తగరపువలస)
- **సత్యం సుందరం :** శ్రీరామ

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 53, టమాటా 47, వంకాయలు (తెలుపు) 40, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 40, పచ్చిమిర్చి 56, కాకరకాయలు 42, బీరకాయలు 36, ఆనపకాయ 28, కాలీఫ్లవర్ 44, క్యాబేజీ 30, క్యారెట్ 58 దొండకాయలు 30, బంగాళ దుంపలు 30, అరటికాయ (పె) 8, మునక్కాడలు (కిలో) 70, అల్లం (పాతది) 100, బరబాటి 48, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 80, గోరుచిక్కుడు 36, దోసకాయలు 38, వె ల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 150, పొటల్స్ 62, కీరదోస 28, కాప్సికమ్ 80, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40, చిలగడదుంపలు 28, కంద 62, దేముడు చిక్కుడు 74, కొండఉసిరి 85, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 30, మామిడి అల్లం 74, బొప్పాయి 35, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్ ధరలు బ్యాగ్	
రైతు ధర	115
ఫారం ధర	135
విత్ స్కిన్	240
స్కిన్‌లెస్	250



పశువులకు ఆవాసంగా మారిన అబ్దుల్ కలాం పార్కు



అధ్వానంగా తయారైన పార్కులోని ఆట స్థలాలు

అభివృద్ధికి నోచుకోని అబ్దుల్ కలాం పార్కు

» నిర్వహణ గాలికొదిలేసిన అధికారులు

» పశువులు, ఆకతాయిలకు అడ్డాగా మారిన వైనం

తుప్పలు, రాళ్లతో నిండిన ప్రాంతాన్ని గత 8 ఏళ్ల క్రితం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పార్కు ఏర్పాటుకు కృషి చేశారు. ఇక్కడొక బోరువెల్‌తో పాటు ప్రహరీ నిర్మాణం, లోపల వాకింగ్ ట్రాక్‌ను నిర్మించారు. ఆ తరువాత ప్రభుత్వం మారింది. ఈ పార్కు నిర్వహణను పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. ఇదీ 16వ వార్డులోని హెచ్‌బీ కాలనీలో గల అబ్దుల్ కలాం పార్కు పరిస్థితి.

వెంకోజీపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) :మూడేళ్ల క్రితం జీవీఎంసీ ఎన్నికలు జరిగిన తరువాత నూతనంగా ఏర్పడిన కార్పొరేటర్ మొల్లి లక్ష్మి ఇప్పటి వరకు పార్కును అభివృద్ధి చేసే చర్యలు మాత్రం పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పార్కులో ఆడుకునే షటిల్ బ్యాచ్, పాదచారుల అభ్యర్థన మేరకు మూడు ఓపెన్ జిమ్ వ్యాయామ సామాగ్రిని ఇక్కడ ఏర్పాటు చేశారు. అనంతరం పార్కులో సచివాలయం నిర్మాణం కోసం కార్పొరేటర్ సన్నాహాలు చేయడం, ఈ మేరకు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారితో శంకుస్థాపన కూడా చేయించారు. అయితే, పార్కులో సచివాలయం నిర్మాణం చేపట్టకూడదని కోర్టు తీర్పుతో దాన్ని విరమించుకున్నారు. కానీ పార్కులో మాత్రం ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. వాకింగ్ ట్రాక్‌లోని టైల్స్ ఎక్కడికక్కడ విరిగిపోయి గోతులుగా ఏర్పడ్డాయి. ఇది చాలదన్నట్టు అప్పుడప్పుడు సమీపంలోని ఉన్న స్థానికులు పార్కులో శుభకార్యాలను కూడా నిర్వహించుకోవడం, ముగిసిన తరువాత కనీసం



చెత్తాచెదారాలతో నిండిన పార్కులోని పరిసరాలు

అక్కడ వేసిన వ్యర్థాలను కూడా శుభ్రం చేయకుండా వెళ్లిపోవడంతో పార్కు అస్తవ్యస్తంగా మారుతుంది. దీంతో ఒక పార్కులా కాకుండా... ఒక డంపింగ్ సెంటర్‌గా పార్కు మారిపోయింది. దీంతో ఇక్కడకు వచ్చే పాదచారులు, మహిళలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకే ఇది ఓ పార్కుగా కనిపిస్తుంది. ఆ తరువాత పశువులకు, మందుబాబులకు అడ్డాగా మారిపోతుంది.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో నగరంలో ఈ పార్కుల అభివృద్ధిపై కాస్త దృష్టి సారించాలని, ఈ పార్కుకు పూర్వ వైభవం తీసుకురావాలని స్థానికులు, క్రీడాకారులు కోరుతున్నారు. పార్కులోకి గోవులను రాకుండా వాటి యజమానులకు అధికారులు హెచ్చరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అప్రమత్తతతో రొమ్ము క్యాన్సర్ నివారణ సాధ్యం

» విమ్స్ డైరెక్టర్ రాంబాబు



వైద్య పరీక్షలు నిర్వహణను పరిశీలిస్తున్న విమ్స్ డైరెక్టర్ డా.రాంబాబు

ఆరిలోవ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన అవసరమని, ప్రాథమిక దశలో గుర్తించినట్టయితే దీన్ని నివారణ సాధ్యమేనని విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ (విమ్స్) డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం విమ్స్‌లో రొమ్ము క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రొమ్ము క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించేందుకు ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రొమ్ముక్యాన్సర్ అవగాహన నెల సందర్భంగా మంగళవారం విమ్స్‌లో వైద్య శిబిరం నిర్వహించినట్టు తెలిపారు. దేశంలో ప్రతి 28 మంది స్త్రీలలో ఒకరు రొమ్ము క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్నట్టు పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఈ డిజిటల్ యుగంలో జీవనశైలిలో పెను మార్పులు రావడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. ఈ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడం, భయం, సామాజిక అపోహలు వ్యాధి వ్యాప్తి చెందడానికి కారణమవుతున్నాయన్నారు. పన్నెండేళ్ల కంటే ముందు రసజ్వల అయినవారు, పిల్లలు లేని మహిళలు, ఊబకాయం ఉన్న మహిళలు, మద్యం, పొగాకు అలవాటు ఉన్నవారికి రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం అధికంగా ఉందన్నారు. రొమ్ము క్యాన్సర్ నియంత్రణలో భాగంగా 45 ఏళ్లు నిండిన ప్రతి మహిళ డిజిటల్ మామోగ్రాం వైద్యపరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 50 మంది మహిళలు పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంకాలజిస్టు విద్యాసాగర్, డాక్టర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక వికాసం

» ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



'ఒంటికి యోగా మంచిదేగా..' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, రచయిత నరసింహారావు

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : మానసిక, శారీరక వికాసానికి యోగా దోహదపడుతుందని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు. ఎంవీపీ కాలనీలోని ఆయన కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ యోగా అవార్డు గ్రహీత, పీవీ నరసింహారావు జీవిత సాఫల్య పురస్కార గ్రహీత రచించిన 'ఒంటికి యోగా మంచిదేగా..' పుస్తకాన్ని ఆవిష్కరించారు. యోగా మాస్టర్ కాకర్ల ఉమామహేష్, యోగాచార్య సాంబశివరావు, విశాఖ జిల్లా యోగా కార్యదర్శి చిన్న శ్రీను, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో రెక్టార్ ఆకస్మిక తనిఖీలు



బోధన తీరును పరిశీలిస్తున్న రెక్టార్ కిశోర్‌బాబు

వెంకోజీపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఏయూ రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్‌బాబు మంగళవారం విశ్వవిద్యాలయంలోని పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జంతుశాస్త్రం, పర్యావరణ శాస్త్రం, బయో-కెమిస్ట్రీ, బోటనీ, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాలు సందర్శించారు. ఆయా విభాగాలలో సిబ్బంది హాజరు పట్టికలను, అక్కడ బోధన తీరు, అనుసరిస్తున్న విధానాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. ఆరోగ్యకర వాతావరణంలో బోధనా జరగాలన్నారు. ర్యాగింగ్‌కు సంబంధించి మార్గదర్శకాలు, శిక్షల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యాలయంలో విద్యార్థులు అందరూ స్నేహభావంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కిషోర్ బాబు నేతృత్వంలోని కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తోపుడుబండ్లను తొలగించడం అన్యాయం : సీఐటీయూ



నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నేతలు, తోపుడుబండ్ల వర్తక సంఘం ప్రతినిధులు

సిరిపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) :కోటక్ స్కూల్ ఎదురుగా లైఫ్‌స్టైల్ హౌస్ ఫుట్‌పాత్‌పై ఉన్న 23 తోపుడు బండ్లను తొలగించడం అన్యాయమని సీఐటీయూ జోన్ కార్యదర్శి పి.వెంకట్రావు అన్నారు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. తొలగించిన తోపుడుబండ్లను యధావిధిగా కొనసాగించుకోవడానికి అవకాశం ఇవ్వాలని జీవీఎంసీ అధికారులను డిమాండ్ చేశారు. కేవలం ట్విట్టర్లో ఎవరో ఒక తెలియని వ్యక్తి ఈ తోపుడుబండ్లపై చేసిన కామెంట్స్‌పై రెండు గంటల్లో స్పందించి హుటాహుటిన జీవీఎంసీ అధికారులు, సచివాలయం అధికారులు, పోలీసులు వచ్చి తోపుడుబండ్లు తొలగించడం సరికాదన్నారు. గత 15 సంవత్సరాల నుంచి వ్యాపారం చేసుకొని ఈ సెంటర్‌లో బతుకుతున్న తోపుడుబండ్లను తొలగించడం అన్యాయమన్నారు. విశాఖ జిల్లా తోపుడుబండ్ల జిల్లా కార్యదర్శి ఏ.సింహాచలం, అప్పారావు, కె.రాజు, కార్మికులు పాల్గొన్నారు.

'మత్స్యకార జీవన విధానం' పుస్తకావిష్కరణ



రచయిత కోదండరావును సత్కరిస్తున్న ఆచార్యులు నరసింహారావు, అప్పారావు

వెంకోజీపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : మత్స్యకారుల పుట్టుక, వికాసం, అభివృద్ధిపై పిక్కి కోదండరావు రాసిన మత్స్యకార జీవనం విధానం పుస్తకాన్ని ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నరసింహారావు, ఏయూ తెలుగు శాఖాధ్యక్షులు జర్రా అప్పారావు అధ్యక్షతన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఒక కుగ్రామంలో అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన దళిత మత్స్యకార యువకుడైన కోదండరావు ఉన్నత చదువులు అభ్యసించడమే కాకుండా ఇటువంటి గ్రంథాన్ని రాయడం గొప్ప విషయమన్నారు. తన మత్స్యకార జాతి ప్రాశస్త్యం, విశిష్టత గురించి బాహ్య ప్రపంచానికి తెలియజేయాలన్న సదుద్దేశంతో గ్రంథాన్ని రాశారన్నారు. ఈ సందర్భంగా కోదండరావును ఘనంగా సత్కరించారు.

జీతాల నుంచి ఆదాయ పన్ను వసూలు దుర్మార్గం

» జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ ఆందోళన



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహిస్తున్న జీవీఎంసీ కాంట్రాక్ట్ కార్మికులు

సిరిపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ కార్మికుల జీతాల నుంచి ఇన్‌కమ్‌టాక్స్ డబ్బులు పేరుతో కట్ చేయడం చట్ట విరుద్ధమని రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్‌కమ్‌టాక్స్ పేరుతో కార్మికుల జీతాల నుంచి కట్ చేయడం విరుద్ధమని అయినప్పటికీ జీవీఎంసీలో కటింగ్ చేశారని దీనిపై సీఐటీయూ యూనియన్ క్లైమ్ చేయగా వచ్చిన డబ్బులను ఎస్‌ఎల్‌ఎఫ్‌లో పెట్టుకోవడం చాలా దుర్మార్గమన్నారు. కట్ చేసిన సొమ్ము సుమారు మూడు కోట్ల రూపాయలను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నామన్నారు.

విశాఖ నగర ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్‌సిక్స్ వంద రోజులైనా ఇంకా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. తక్షణమే అమలు చేయాలని లేనిపక్షంలో జగన్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. గరవ అధ్యక్షుడు పి.వెంకటరెడ్డి, అధ్యక్షులు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, ఎంవీ ప్రసాద్, నాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.కాగా ధర్నా అనంతరం సీఐటీయూ యూనియన్ కార్యవర్గంతో జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్‌తో చర్చలు నిర్వహించారు. ఎస్‌ఎల్‌ఎఫ్ గ్రూపు సభ్యులను పిలిపించి వారితో చర్చించి డబ్బులను కార్మికుల ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి ఆర్థిక అంశాలపై అవగాహన అవసరం

» కెరీర్ ఆపర్చునిటీస్ జాతీయ సదస్సులో వక్తలు



వెంకట్ నాగేశ్వర్ చలసానిని సత్కరిస్తున్న ఆచార్యులు

వెంకోజీపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఏయూ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం, అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా, స్ట్రాటాడిమ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ప్రైవేటు లిమిటెడ్ సంయుక్తంగా మంగళవారం 'ఫైనాన్షియల్ లెటర్స్ మ్యూచువల్ ఫండ్ అండ్ కెరీర్ ఆపర్చునిటీస్' అంశంపై జాతీయ సదస్సు నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా వెంకటనాగేశ్వర్ చలసాని, విశిష్ట అతిథులుగా ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ రాజేంద్ర బెండి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు తదితరులు పాల్గొని పలు సూచనలు చేశారు. ఫైనాన్షియల్ లిటరసీ మ్యూచువల్ ఫండ్ కెరీర్ ఆపర్చునిటీస్ అనేవి భారతదేశ ఆర్థిక వ్యవస్థను మూడు మూల స్తంభాలని, విద్యార్థులు వీటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. భవిష్యత్తు అంతా ఫైనాన్షియల్ లెటర్స్‌పై మాత్రమే ఆధారపడి ఉంటుందని, ప్రతి విద్యార్థి దీనిలో ప్రావీణ్యత సాధించాలని తెలియజేశారు. భారతదేశం 2047కి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించబోతుందని, దేశానికి డెమొగ్రాఫిక్ డివిడెండ్ 65 శాతం మంది యువత ఉన్నారని, దేశంలో 85 శాతం మంది అక్షరాశులు ఉంటే ఆర్థిక అక్షరాస్యత కేవలం 25 శాతం మాత్రమే ఉందని, ఈ విషయంలో వృద్ధి సాధించినట్లయితే భారతదేశ మరింత ముందుకు సాగుతుందని తెలియజేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

27 నుంచి నృత్యంలో ఉచిత శిక్షణ

వెంకోజీపాలెం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి) : విశాఖ జిల్లాలోని బాల నృత్య కళాకారులను ప్రోత్సహిస్తూ ఈ నెల 27 నుంచి రెండు నెలల పాటు బహుభాషా నృత్యాల్లో ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ డైరెక్టర్ ఆర్.జానకి పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన బాలలకు బహుభాషా నృత్యాల్లో గత 20 ఏళ్లుగా ప్రత్యేక శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలిస్తున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ విశాఖ జిల్లాకు చెందిన బాలలకు మల్టీ లింగ్వల్ డ్యాన్సులపై అవగాహన కలిగిస్తూ వారిని ఈ రంగాల్లో నిష్ణాతులుగా తయారు చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆమె తెలిపారు.

ప్రతి ఆదివారం విశాఖలోని ఎంఎంటీసీ కాలనీ స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ డ్యాన్స్ శిక్షణ కేంద్రంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఏదైనా నృత్యాల్లో ప్రవేశం, ఆసక్తి గల పదహారేళ్లలోపు బాలలు ఈ శిక్షణా శిబిరానికి అర్హులన్నారు. రెండు మాసాలు పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన నృత్యాలపై బాలలకు అవగాహన కలిగిస్తూ వారికి నృత్య ప్రదర్శన అవకాశం కూడా కల్పించనున్నట్టు తెలిపారు. ఆసక్తి గల విశాఖ జిల్లాకు చెందిన బాలలు ఈ నెల 26లోగా ఫోన్ : 85229 90123లో సంప్రదించి ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని జానకి సూచించారు.

నిరుద్యోగులకు ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ

విశాఖపట్నం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : టెక్ మహీంద్రా ఫౌండేషన్ సహకారంతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఇంటర్ పాస్, డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 28 ఏళ్ల వయస్సులోపు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు గల కోర్సులో ఉచిత శిక్షణ అందించి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్ మయూర్ పట్నాల తెలిపారు. టైపింగ్ స్కిల్స్, ఎంఎస్ ఆఫీస్, ఇంటర్‌నెట్ కాన్సెప్ట్స్, కమ్యూనికేటివ్ ఇంగ్లీష్, హెచ్‌టీఎంఎల్‌సీఎంఎస్ఎస్, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, టెక్నికల్ స్కిల్స్, బేసిక్ అకౌంటింగ్ స్కిల్స్ కోర్సుల్లో 3 నెలల పాటు ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26లోగా ఎన్ఏడీ బాజీ జంక్షన్‌లోని తమ కేంద్రంలో గానీ, ఫోన్ : 99081 04113లో సంప్రదించాలని కోరారు.


దోమల నివారణతో వ్యాధులు దూరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జేవీ రత్నం

మద్దిలపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : దోమల నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని గ్రీన్‌క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం పిలుపునిచ్చారు. మద్దిలపాలెం అక్షర పాఠశాలలో మంగళవారం నిర్వహించినదోమల నివారణపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. అనాఫిలస్, క్యూలెక్స్, ఎడిస్ ఆడ దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, మెదడువాపు వంటి వ్యాధులు ప్రబలుతాయన్నారు. ఈ వ్యాధుల బారిన పడకూడదంటే దోమలను నివారించే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గాంబియా దేశానికి చెందిన సోషల్‌వర్క్ విద్యార్థిని ఆడమ్ బి సార్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

భోజన పథకం అమలు పరిశీలన



విద్యార్థులతో మాట్లాడుతున్న వెంకటశేషమ్మ

పెదవాల్తేరు, అక్టోబరు 22 : పెద్ద జాలారిపేటలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరును మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ వెంకటశేషమ్మ పరిశీలించారు. విద్యార్థులు ఆహారాన్ని ఇష్టంగా తింటున్నారు.. ఎవరైనా విడిచిపెడుతున్నారా అనేది పరిశీలించారు. ప్రతిరోజూ భోజనం ఎలా ఉంటుంది, సక్రమంగా పెడుతున్నారా? లేదా? అంటూ విద్యారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాల్య వివాహాలు, పోక్సో చట్టం, మద్యపానం, గంజాయి, మారక ద్రవ్యాలు తీసుకోవడం ద్వారా ఎదురయ్యే దుష్పరిణామాలను వివరించారు. సెల్‌ఫోన్ వినియోగం ద్వారా వచ్చే సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూర్ణామార్కెట్‌లో పోలీస్ నిఘా

జగదాంబ కూడలి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): సర్దార్ వల్లభాయ్ పటేల్ (పూర్ణా) మార్కెట్‌లో పోలీస్ నిఘా పెంచారు. అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు వన్‌టౌన్ పోలీసులు రంగంలోకి దిగారు. ఇక్కడ బ్లేడ్ బ్యాచ్ ఆగడాల వ్యవహారాన్ని ఆంధ్రజ్యోతి కథనం ద్వారా వెలుగులోకి తెచ్చింది. దీంతో వన్‌టౌన్ సీఐ బి.భాస్కర్ స్పందించి సోమవారం పోలీసులను అప్రమత్తం చేశారు. లోపల దుకాణాలను పరిశీలించి వ్యాపారులకు ధైర్యం చెప్పారు. ఎవరు మద్యం, గంజాయి సేవించినట్లు గుర్తించినా వెంటనే పోలీస్ స్టేషన్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని కోరారు. అక్కడ గస్తీని ముమ్మరం చేశారు.

పారిశుధ్య నిర్వహణ తీరుపై ఆగ్రహం

పూర్ణామార్కెట్ లోపల దుకాణాల వద్ద పారిశుధ్య నిర్వహణ లోభూయిష్టంగా మారడంపై సిబ్బంది, ఇన్‌స్పెక్టర్ నిర్లక్ష్యాన్ని జోనల్ కమిషనర్ మందలించారు.

వైద్యబృందం తనిఖీలు

సీతమ్మధార, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు అధ్యక్షతన ఏడుగురు ఏఆర్‌టీ, సరోగసి బృందంతో కలిసి నోవా ఐవీఎఫ్ కేంద్రం, (ఏఆర్‌టీ లెవెల్ 2), ఐశ్వర్య ఫెర్టిలిటీ కేంద్రా లను తనిఖీలు చేపట్టి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆపరేషన్ థియేటర్, వార్డ్, స్కానింగ్ మెషిన్‌లను పరిశీలించారు. ఈ బృందంలో డాక్టర్ గీతా వందన, డాక్టర్ రాధ, రేడియోలజిస్ట్ డాక్టర్ టి.కిషోర్, పెథాలజిస్ట్ డాక్టర్ సోభశ్రీ, సోషియాలజిస్ట్ ఎల్‌వీ రమణి, ఎన్‌జిఒ కె.శివాజీ, మానటరింగ్ కన్సల్టెంట్ డాక్టర్ బి.ఉమాపతి, డిపిఎంఒ బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వం తీసుకుంటున్న విష్ణుకుమార్‌రాజు

సీతమ్మధార, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పార్టీ మండల నాయకుల నుంచి క్రియాశీల సభ్యత్వాన్ని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పరశురామరాజు, సురేష్ బాబు, రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల కమిషన్‌లో 'దాడి'కి పదవి

సీతంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ దక్షిణ విభాగం ఛైర్మన్‌గా దాడి సత్యనారాయణ నియమితులయ్యారు. నియామక పత్రాన్ని రాష్ట్ర ఛైర్మన్ సాయి రమేష్ నుంచి అందుకున్నారు. తాను ప్రజలకు అందించిన సేవలను గుర్తించి ఈ పదవికి ఎంపికచేయడం ఆనందంగా ఉందన్నారు. వినియోగదారులు నష్టపోయిన సందర్భంలో తగిన న్యాయం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

ఇన్‌ఫెక్షన్‌పై సిబ్బందికి అవగాహన

జగదాంబ కూడలి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి):రోగులకు సేవలందిస్తున్నప్పుడు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తగిన అవగాహన పెంచుకోవాలని ఘోషా ఆసుపత్రి వైద్యులు సూచించారు. ఇంటర్నేషనల్ ఇన్ఫెక్షన్ ప్రివెంట్ ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. నర్సింగ్ సిబ్బందికి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. చేతుల పరిశుభ్రత, మాస్కులు, శానిటైజర్ వినియోగం ఆవశ్యకతను వివరించారు.

మత్స్యశాఖలో హిందీ సదస్సు

మహారాణిపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జాతీయ మత్స్య పరిశోధన సంస్థలో మంగళవారం హిందీ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కమాండర్ అజామతుల్లాఖాన్ సదస్సును ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో హిందీభాష వినియోగానికి అనుసరించవలసిన విధానాలపై చర్చించారు. ఈ సదస్సులో డాక్టర్ లలన్‌కుమార్, వీరేంద్ర, ఖాజీ, భామిరెడ్డి పాల్గొన్నారు.

'ఎంపీ పదవితో భూముల కబ్జా'

సీతంపేట, అక్టోబరు 22: (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఎంపీగా ఉన్నప్పుడు ఎంవీవీ సత్యనారాయణ అధికారులను బెదిరించి, ప్రభుత్వ భూములను కబ్జా చేశారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణ బిల్డర్‌గా ఉన్న ఎంవీవీ విశాఖలోనే ఐశ్వర్యవంతుడిగా ఎదిగారన్నారు. జీవీఎంసీ పార్కు స్థలాన్ని, శ్మశాన వాటికను కబ్జా చేసి వెంచర్ వేసి రూ.కోట్లు కూడపెట్టారన్నారు. గన్నమనేని వెంకటేశ్వరరావు అలియాస్ జీవీతో కలిసి కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. అతడి కబ్జాలు, నేరాలపై విచారణ జరనాలన్నారు.

కుటుంబ సభ్యుల చెంతకు మానసిక రోగి

అక్కయ్యపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఏయూటీడీ నిరాశ్రయుల వసతి గృహంలో ఆశ్రయం పొందుతున్న మానసిక రోగి బసిల్లాను తన కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు. నెలలు నిండిన గర్భిణి నిస్సహాయ స్థితిలో రైల్వేస్టేషన్‌లో తిరుగుతుండడం తమ సిబ్బంది చూసి వసతిగృహానికి తరలించారన్నారు. మానసిక రోగి కావడంతో కేజీహెచ్‌లో శస్త్రచికిత్స ద్వారా ప్రసవం చేయించినట్లు తెలిపారు. అనంతరం వసతి గృహానికి తీసుకొచ్చి తల్లీ బిడ్డలను తమ సంరక్షణలో ఉంచామన్నారు. శ్రద్ధాఫౌండేషన్ ప్రతినిధులు ఆమెకు వైద్యం అందించి ఒడిశాలోని కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించినట్లు పేర్కొన్నారు.

ఇక్కడే చదవాలని ఉంది!

రమాదేవి భానోజీరావు పాఠశాల విద్యార్థుల ఆకాంక్ష

(ఆంధ్రజ్యోతి-డాబాగార్డెన్స్)

కాలానుగుణ మార్పులను అందిపుచ్చుకోకపోతే కష్టాలు తప్పవని చెప్పడానికి జీవీఎంసీ పరిధి 31వ వార్డు డాబాగార్డెన్స్‌లోని రమాదేవి భానోజీరావు పాఠశాల నిదర్శనం. సుమారు ఆరు దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ పాఠశాలను వర్గోన్నతి చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. 1962లో ఇక్కడ ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు. 2009లో ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు వర్గోన్నతి కల్పిస్తూ ప్రాథమికోన్నత పాఠశాలగా మార్పుచేశారు. ఇది కొంతవరకు విద్యార్థులకు ఊరట కలిగించినా, 9, 10 తరగతులు నేటికీ ప్రారంభించకపోవడంతో నిట్టూరుస్తున్నారు. ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు హాయిగా చదువుకునే తాము, ఇక్కడ నుంచి వేరే పాఠశాలకు వెళ్లడం ఒకింత బాధగానూ, మరోవైపు అక్కడ సరిగ్గా ప్రవేశాలు దొరక్క అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. నిజానికి గత పది, పదిహేనేళ్లలోనే సమాజంలో అనేక మార్పులు సంభవించాయి. చదువు విలువ తెలుసుకోవడం, జనాభా పెరుగుదల, నగరం విస్తరించడం.. ఇలా.. అనేక సామాజిక, ఆర్థిక, సాంఘిక మార్పులు చోటు చేసుకున్నాయి. కానీ పాలకులు వాస్తవ పరిస్థితులను సమీక్షించి తగిన సమయంలో అనుకూల నిర్ణయం తీసుకోకపోవడం ఇప్పుడు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది.



డాబాగార్డెన్స్‌లోని రమాదేవి భానోజీరావు ప్రాథమికోన్నత పాఠశాల

పాఠశాలలో వసతులు

పాఠశాలలో ఒకటి నుంచి 8వ తరగతి వరకూ మొత్తం 480 మంది విద్యార్థులు ఉన్నారు. ఒకటి, రెండు, మూడు తరగతులకు మూడేసి గదులు, 4 నుంచి 7 తరగతులకు రెండు చొప్పున గదులు కేటాయించారు. లైబరీ, సైన్స్ ల్యాబ్ కూడా ఇక్కడ ఉన్నాయి. ఒకటి నుంచి 8వ తరగతి వరకు చదువుకున్న తమకు ఒక్కసారిగా 9, 10 తరగతుల కోసం వేరే పాఠశాలకు వెళ్లడం, ప్రవేశాలు లభించకపోవడం ఇబ్బందికరంగా ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు. తమ పాఠశాలనే అప్‌గ్రేడ్ చేయడం ద్వారా మొత్తం పాఠశాల విద్యను ఇక్కడ చదివే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి కృషి చేస్తా..



జీవీఎంసీ ఆర్‌బీఎంయూపీ పాఠశాల వర్గోన్నతికి గల అవకాశాలపై అధికారుల ద్వారా తెలుసుకుంటా. ఒకటి నుంచి పదో తరగతి వరకు ఇక్కడే చదువుకోవడం ద్వారా విద్యార్థులకు మేలు కలుగుతుంది. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. విద్యార్థులు, తల్లిదండ్రుల కోరిక మేరకు తగిన చర్యలు తీసుకుంటా.

- వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్యే

ఉన్నత పాఠశాల విద్య అంతా ఉండాలి



పాఠశాలలో విద్యాబోధన బాగుంది. ఇక్కడ 4వ తరగతి నుంచి చదువుకుంటున్నా. ఇక్కడే ఉన్నత పాఠశాల విద్య పూర్తిగా చదువుకోవాలని ఉంది. ఇందుకు తగినఅవకాశం కల్పించాలి.

-ఎం.డి.ఆల్కమ్, 6వ తరగతి

9, 10 తరగతులు పెట్టండి



ఒకటో తరగతి నుంచి ఇక్కడే చదువుతున్నాను. పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయి. ఇందులో 9, 10 తరగతులు లేకపోవడంతో ఇక్కడ నుంచే వేరే పాఠశాలకు వెళ్లాలంటే ఏదోలా ఉంటుంది. ఇక్కడే పూర్తిస్థాయిలో తరగతులు చెబితే నాకు ఇష్టం.

-ఎం.ఆదిశేషు, 7వ తరగతి

ఐఏఎస్ అధికారి శంకరన్‌కు ఘన నివాళి



మాట్లాడుతున్న ఏయూ సైన్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఎంవీ రాజు

సీతంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ కోణంలో అమలు జరిపిన ఆదర్శ ఐఏఎస్ అధికారి ఆర్.శంకరన్ నిజమైన అంబేద్కర్ వాది అని ఆంధ్రా యూనివర్సిటీ సైన్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఎంవీ ఆర్ రాజు పేర్కొన్నారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో విదసం ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఐఏఎస్ శంకరన్ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రిటైర్డు పోస్టుమాస్టర్ జనరల్ ముత్యాల వెంకటేశ్వర్లు, జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.రామారావు, రెసిడెన్షియల్ సొసైటీ జిల్లా సమన్వయ అధికారి రూపవతి, హైకోర్టు న్యాయవాది పిచ్చుక శ్రీనివాసరావు, పలు దళిత సంఘాల నేతలు శంకరన్‌కు నివాళుల ర్పించారు. విదసం కన్వీనర్ బూసి వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఐఏఎస్ పూర్తి చేసి విధుల్లో చేరిన ప్రతి అధికారికి రోల్ మోడల్ శంకరన్ అని పేర్కొన్నారు. ఆయన జీవిత విశేషాలపై జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, భారత రాజ్యాంగ పుస్తకాలు అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియాల్ సొసైటీ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

'పది నాణేలపై వదంతులు నమ్మొద్దు'



నాణేలను అందచేస్తున్న ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్

సీతమ్మధార, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): పది రూపాయిల నాణేలు చెల్లవనేది వదంతి మాత్రమేనని, ఎలాంటి లావాదేవీలకైనా వీటిని వాడవచ్చని ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్ స్పష్టంచేశారు. సీతంపేటలోని ఇండియన్ బ్యాంక్‌లో పదిరూపాయిల నాణేలపై అవగాహన ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్ ఖాతాదారులకు పది రూపాయిల నాణేలను అందచేశారు. ఆయన మాట్లాడుతూ పది రూపాయిల నాణేలను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే చట్టప్రకారం రూపొందించి చలామణిలోకి తెచ్చిందన్నారు. వీటి గురించి ఎలాంటి అపోహలు వద్దని, చలామణి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

'నాటక బంధం' పుస్తకావిష్కరణ



ప్రసంగిస్తున్న సిక్కిం రాష్ట్ర మాజీ డీజీపీ అత్తిలి సుధాకర్

సీతంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో విశాఖ చైతన్య సమితి ఆధ్వర్యంలో పాత్రికేయులు, నాటకరంగ విశ్లేషకులు బీవీ అప్పారావు రచించిన 'నాటక బంధం' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు పొత్తూరు రాజేంద్రప్రసాద్ వర్మ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిక్కిం మాజీ డీజీపీ అత్తిలి సుధాకర్ చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నాటక రంగం, జర్నలిజం గురించి భావితరాలకు తెలియజేసేలా మరిన్ని పుస్తకాలు రావాలన్నారు. పొత్తూరు రాజేంద్ర ప్రసాద్ వర్మ మాట్లాడుతూ బీవీ అప్పారావు, తాను ఒకే పత్రికల్లో పనిచేశామన్నారు. నాటక రంగాన్ని ఎంతమంది ఉన్నత స్థితికి తీసుకువెళ్లారో పుస్తకం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, సీహెచ్ కృష్ణ ప్రసాద్, వి.వి.రమణమూర్తిలు పుస్తకంలోని అంశాలను వివరించారు. పుస్తక రచయిత అప్పారావు తన స్పందన తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి ప్రతిని గవర కంచరపాలెం గ్రామ అభ్యుదయ సంఘం అధ్యక్షులు దాడి సూర్య అప్పారావుకు, ఇతర అతిథులకు అందచేశారు. సమితి కోశాధికారి కొణతాల సూర్యనారాయణ, కార్యదర్శి పి.రవి, నాటక రంగ ప్రముఖులు మేడా మస్తాన్ రెడ్డి, స్వామి , ఎంఎస్ ప్రకాష్, హరిచంద్ర ప్రసాద్, సాహిత్య ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

'ఎంతపనిచేశావు చంటి' అలరిస్తుంది



ప్రసంగిస్తున్న చిత్ర హీరో శ్రీనివాస్

డాబాగార్డెన్స్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): అందరిలో సాధారణంగా ఉన్న పాయింట్ తీసుకుని నిర్మించిన 'ఎంత పనిచేశావ్ చంటి' చిత్రం తప్పకుండా అలరిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈ చిత్రం విడుదల ముందస్తు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా దాడి సత్యనారాయణ, వీవీ రమణమూర్తి, మేకా, శంకరరావు, యాదవ్‌కుమార్, సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్ర హీరో శ్రీనివాస్ ఈ సినిమా పూర్తిగా విశాఖలో చిత్రీకరించినట్లు తెలిపారు. ఈ నెల 25న చిత్రాన్ని విడుదల చేస్తున్నామని, అందరూ చూడదగ్గ సినిమా అన్నారు. హీరోయిన్ నిహారిక మాట్లాడుతూ ఇటీవల కాలంలో కుటుంబ సమేతంగా చూసే సినిమాలు రాలేదని, ఈ నేపథ్యంలో ఇలాంటి సినిమా చేయడం ఆనందంగా ఉందన్నారు. డైరెక్టర్ ఉదయకుమార్ మాట్లాడుతూ ఇది పూర్తిగా కుటుంబ చిత్రమన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ సభ్యులు సూర్య, బి.సూర్యనారాయణ, పవన్‌సిద్ధార్థ, గోవిందరావు, నాగరాజు, ప్రదీప్, రేఖా, శాంతి తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరిస్తే ప్రాణరక్షణ



హెల్మెట్ ఆవశ్యకతను తెలియజేస్తూ చైతన్య ప్రదర్శన

సీతంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరిస్తే తమను తాము రక్షించుకోవడమే కాకుండా, కుటుంబానికి కూడా భరోసా ఇచ్చినవారవుతారని మెక్డోనాల్డ్స్ మేనేజర్ ఢిల్లీశ్వరరావు, ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. నగరంలోని ద్వారకానగర్, డైమండ్ పార్కు, మద్దిలపాలెం, సత్యం కూడలి ట్రాఫిక్ పాయింట్ల వద్ద మెక్డోనాల్డ్స్ బృందం ఆధ్వర్యంలో ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ప్రాధాన్యాన్ని తెలుపుతూ మెక్డోనాల్డ్స్ బృందం ప్లకార్డులు ప్రదర్శించింది.

ప్రభుత్వం న్యాయం చేయాలి

» తణుకు టీడీఆర్ బాధితుల అభ్యర్థన

డాబాగార్డెన్స్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): అప్పులు చేసి టీడీఆర్ బాండ్లు కొన్నామని, రెండున్నరేళ్లుగా వడ్డీలు కట్టుకోలేక రోడ్డున పడ్డామని, కూటమి ప్రభుత్వం తమను ఆదుకోవాలని తణుకు టీడీఆర్ బాధితులు అభ్యర్థించారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో రాజశేఖర్, శివానంద్, వెంకటమణి, నక్కా శ్రీధర్, దిలీప్‌కుమార్, పృథ్వీ, హనుమంతరావు, రామకృష్ణలు మాట్లాడారు. తామంతా (బిల్డర్లు) ప్రభుత్వ పోర్టల్ నుంచి అధికారికంగా బాండ్లు కొనుగోలు చేసి, తమ ప్రాజెక్టుల వినియోగానికి లింక్ చేశామని తెలిపారు. టీడీఆర్ జారీలో ఉల్లంఘనలు జరిగినట్టు పేర్కొంటూ గత ప్రభుత్వం 2022 ఫిబ్రవరిలో బాండ్లను బ్లాక్ చేసిందన్నారు. ఇందులో తణుకు మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేసినట్టు ప్రభుత్వం పేర్కొందన్నారు. అధికారికంగా కొనుగోలు చేసిన తణుకు టీడీఆర్ బాండ్లను రద్దు చేస్తూ ఈ నెల 14న కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో బిల్డర్లకు భారీగా ఆస్తి నష్టాలు సంభవిస్తాయని, దాదాపు 800 ప్రాజెక్టులపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు.

రామ..రామా.. ఇలాగేనా శుభ్రత!



రామమందిరం పక్కనే పేరుకున్న చెత్త

మాధవధార, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): దేవాలయాలంటే పవిత్రతకు చిరునామా. అలాంటిది శుభ్రత లేకపోగా, చెత్త, వ్యర్థాలతో ఆలయ పరిసరాలు జుగుప్స కలిగిస్తున్నాయి. గ్రేటరు 49వ వార్డు బర్మాక్యాంపు మెయిన్ రోడ్డులో ఉన్న నూకాంబిక దేవస్థానం సన్నిధిలో రామాలయం వద్ద దుస్థితి ఇది. మందిరానికి వచ్చే భక్తులు ఈ పరిసరాల్లో అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి ఉంది. ఆలయాన్ని ఆనుకుని ఉన్న ఆక్రమిత దుకాణాలు, పరిసరాల్లో రోడ్లు, వీధులు అపరిశుభ్రతకు ఆలవాలంగా ఉన్నాయి. ఆలయం చుట్టూ పెద్ద ఎత్తున వ్యర్థాలు పోగుపడి ఉన్నాయి. ఆ పక్కనే ఉన్న పాత వీహెచ్‌సీ భవనం పరిసరాలు, ఎల్‌బీనగర్ నివాసిత కాలనీ దారులు చెత్తగా ఉన్నాయి. ఈ వార్డు శానిటేషన్ బాధ్యతలు చూస్తున్న అధికారులకు స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదు. ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

చిల్డ్రన్ పార్కులో ఆకట్టుకున్న కర్రసాము ప్రదర్శన



విన్యాసాలు ప్రదర్శిస్తున్న క్రీడాకారులు

అక్కయ్యపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) సంఘసేవకుడు వీబీ రాజు ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న గ్రీన్‌బెల్ట్ చిల్డ్రన్ పార్కులో మంగళవారం కర్రసాము ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు పలు విన్యాసాలు ప్రదర్శించారు.

ఉక్కులో వీఆర్ఎస్..

5వ పేజీ తరువాయి

నుంచి స్పందన వస్తుందో తెలుసుకోవడానికి, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవడానికి చేపట్టిన ప్రక్రియగా పేర్కొంది.

వీఆర్ఎస్ తీసుకుంటే ఏమి ఇస్తారు?

యాజమాన్యం చెప్పినట్టుగా విని వీఆర్ఎస్ తీసుకుంటే ఉద్యోగులకు ఏమి వస్తుందో స్పష్టత ఇవ్వలేదు. అయితే ఇటీవల గుజరాత్‌లోని ఒక ప్రభుత్వ రంగ సంస్థలో వీఆర్ఎస్‌కు ఇచ్చినట్టుగానే ఇక్కడ కూడా ఇస్తారని ప్రచారం జరుగుతోంది.

- వీఆర్ఎస్ తీసుకునే ఉద్యోగి ఎన్ని సంవత్సరాల సర్వీసు పూర్తి చేశాడో లెక్కించి, ఏడాదికి 35 రోజుల జీతం చొప్పున ఇస్తారు.
- వీఆర్ఎస్ తీసుకున్న తేదీ నుంచి సదరు ఉద్యోగి పదవీ విరమణ తేదీ వరకు ఎన్ని సంవత్సరాలు మిగిలి ఉన్నాయో...ఏడాదికి 25 రోజుల వేతనం చొప్పున ఇస్తారు.
- ఉద్యోగికి ఇచ్చే నష్టపరిహారం కనీస మొత్తం రూ.25 వేలు ఉంటుంది. మొత్తం అన్ని లెక్కలు వేసి 250 రోజుల వేతనం ఇస్తారు. ఈ రెండింటిలో ఏది ఎక్కువైతే అది అందజేస్తారు.
- అయితే ఉద్యోగికి పరిహారంగా వచ్చే మొత్తం...అతడికి మిగిలిన సర్వీసులో ప్రస్తుత కేడర్ ద్వారా వచ్చే జీతానికి మించకుండా చూస్తారు.
- వీఆర్ఎస్ పథకానికి లెక్కించే జీతంలో బేసిక్ పే, కరువు భత్యం మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. నెలకు 30 రోజుల చొప్పున లెక్కిస్తారు.ర్ఎస్!

మహాశక్తిపై కసరత్తు

... 5వ పేజీ తరువాయి

కుటుంబాలకు బియ్యం కార్డులు లేవు. ఇక విశాఖ జిల్లాలో అన్ని చమురు కంపెనీలకు సంబంధించి 55 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. వీటి పరిధిలో సాధారణ గ్యాస్ కనెక్షన్లు 8,90,341 ఉన్నాయి. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లోని ఐదు ఏజెన్సీల పరిధిలో సింగిల్ సిలిండర్లు ఉన్నవి 2,988, డబుల్ సిలిండర్లు ఉన్న కనెక్షన్లు 39,356 ఉన్నాయి. నగరంలో సింగిల్ సిలిండర్లు ఉన్నవి 2,21,616, డబుల్ సిలిండర్లు ఉన్న కనెక్షన్లు 4,94,632 ఉన్నాయి. దీపం పథకం కింద గ్రామీణ ప్రాంతంలో 7,632, నగరంలో 1,24,117 కనెక్షన్లు ఉన్నాయి. కేంద్రం అందించే ఉజ్వల పథకం కింద జిల్లాలో 15,320 కనెక్షన్లు ఉన్నాయి. వీరికి మాత్రం ప్రతి సిలిండర్‌పై కేంద్రం రూ.300 సబ్సిడీ ఇస్తోంది. 'మహాశక్తి' పథకం లబ్ధిదారులు ఈనెల 24వ తేదీ నుంచి సిలిండర్ బుక్ చేసుకోవచ్చునంటున్నారు. అయితే లబ్ధిదారులపై ఇంకా పూర్తిస్థాయిలో స్పష్టత రావాల్సి ఉంది.

వేతన వెతలు

... 5వ పేజీ తరువాయి

ఎస్‌ఏడబ్ల్యు (శానిటరీ అటెండర్ కమ్ వాచ్‌మెన్)గా 54 మంది చేరారు. ఈ ఎంపిక ప్రక్రియ జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో సాగింది. పదో తరగతి మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం భర్తీచేశారు. గత ఏడాది సెప్టెంబరులో వీరంతా విధుల్లో చేరారు. పదమూడు నెలలు పూర్తయింది. అయితే, ఇప్పటివరకూ సదరు ఉద్యోగులకు ఒక్క నెల వేతనం కూడా అందలేదు. ఈ సమస్యపై అప్పట్లో మంత్రులు, ఉన్నతాధికారులను కలిశారు. ఫైల్ ఆరోగ్యశాఖ వద్ద ఉందని కొన్నాళ్లు, కలెక్టరేట్‌లో పెండింగ్‌లో ఉందని మరికొన్నాళ్లు చెబుతూ వచ్చారు. ఈలోగా ఎన్నికలు వచ్చాయి.

కార్పొరేషన్‌లో చేర్చిన గత ప్రభుత్వం

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ నోటిఫికేషన్ ప్రకారం జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో ఎఫ్‌ఎన్‌వో, ఎంఎన్‌వో, ఎస్‌ఏడబ్ల్యుల నియామక ప్రక్రియ సాగింది. వీరిని ఆరోగ్య శాఖకు అటాచ్ చేసి ఉంటే జీతాలు అక్కడి నుంచి చెల్లించేవారు. కానీ, వైసీపీ ప్రభుత్వం వీరిని ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్‌సోర్స్‌డ్ సర్వీసెస్‌లో చేర్చింది. దీంతో వారి జీతాలు ఆ కార్పొరేషన్ నుంచి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జీతాలను చెల్లించలేదు. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ కార్పొరేషన్‌ను పూర్తిగా క్లోజ్ చేసింది. దాంతో తమ పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదని వారంతా ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రెండు వారాల కిందట కలెక్టర్‌ను కలిశారు. ఇటీవల మంగళగిరిలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కలిసి తమ ఇబ్బందులను వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించారని, ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడి జీతాలు చెల్లించేలా చూస్తామని హామీ ఇచ్చారని లక్ష్మణ్ అనే ఉద్యోగి వెల్లడించారు.

గణిత పోటీలు



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు, అధ్యాపకులు

జ్ఞానాపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జ్ఞానాపురంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో మంగళవారం అంతర కళాశాలల గణిత పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా.షైజీ తెలిపారు. విద్యార్థుల్లో మేధా కౌశలాన్ని, అంతర్గత ప్రతిభా పాటవాలను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని ఆమె అన్నారు. పోటీల్లో ఏవీఎన్, బీవీకే, ప్రిజం, ఆదిత్య, సమత కళాశాలల నుంచి వివిధ పోటీల్లో డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ హేమ, గణిత విభాగాధ్యక్షులు డా.సుజాత, డా.పి.కె. జయలక్ష్మి, సౌజన్య, యోజన, లక్ష్మి, డా.గౌరీశంకర్, శ్రీరామ్, సునీత, భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

దారంతా పేరుకున్న మట్టి



ఉడాకాలనీ బస్టాపు దగ్గర మట్టి

మాధవధార, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గ్రేటరు 51వవార్డు ఉడాకాలనీ నివాసిత ప్రాంతాల్లో రోడ్లు మట్టితో నిండుతున్నాయి. దాదాపు ఈ కాలనీలో ప్రతి వీధిలో కొత్తగా నిర్మాణాలు జరిపిన యజమానులు, బిల్డర్లు రోడ్లపై డంప్ చేస్తున్న ఇసుక, క్రషర్ బుగ్గి వర్షాలకు చిందరవందరగా మార్గమంతా పేరుకుంటున్నాయి. రోడ్లను ఆక్రమించి నేరుగా అన్‌లోడింగ్ చేస్తున్న ఇసుక దారంతా పరచుకుంటోంది. ఉడాకాలనీ భారత్ గ్యాస్ గోడౌన్ రోడ్డు, సింహాద్రి పార్కు రోడ్డు, ఉడాకాలనీ ఈస్ట్ పార్కు రోడ్ల వద్ద ఈ సమస్య తీవ్రంగా ఉంది. పేరుకుంటున్న మట్టి, క్రషర్ బుగ్గిలో వాహనదారులు ప్రమదాలు చవిచూస్తున్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సచివాలయ అధికారులకు స్థానికులు చేస్తున్న ఫిర్యాదులు పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీంతో కొత్తగా జీవియంసి నిధులతో తీర్చిదిద్దిన ఈ ప్రాంత బిటి రోడ్లు నామరూపాల్లేకుండా తయారవుతున్నాయి. నివాసితల సౌలభ్యం కోసం వేసిన రోడ్లు కొందరు వ్యాపారుల ఆక్రమణల్లో, వ్యక్తిగత అవసరాలకు, వ్యాపార కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని ఈ ప్రాంత నివాసితులు ఫిర్యాదు చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

☛ సంక్షిప్తంగా..

అన్నసమారాధన



అన్నసమారాధన ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : స్థానిక టీఐసీ పాయింట్ వద్ద దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా మంగళవారం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 12వ వార్డు ఇన్‌చార్జ్ ఒమ్మి అప్పలరాజు, వార్డు అధ్యక్షుడు గాడి సత్యం, ఆదాడ సన్యాసిరావు, ముగడ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలై రైళ్లకు ఫుల్ డిమాండ్

విశాఖపట్నం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : శబరిమలై యాత్రలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎర్నాకులం వెళ్లే రైళ్లకు డిమాండ్ ఏర్పడింది. విశాఖ నుంచి శబరిమలైకు కొల్లాం ఎక్స్‌ప్రెస్ (18567) మినహా మరో శాశ్వత రైలు లేదు. నవంబరు 16 నుంచి మండల దర్శనాలుప్రారంభం కానున్న నేపథ్యంలో మరింత డిమాండ్ ఏర్పడే అవకాశాలున్నాయి.

జనవరి 16 వరకు విశాఖ-కొల్లాం ఫుల్

విశాఖ నుంచి కొల్లాం నడిచే రైలుకు జనవరి 16 వరకు అన్ని బెర్తులు నిండిపోయాయి. ప్రతి బుధవారం నడిచే ఈ రైలుకు నవంబరు 13 నుంచి బెర్తులు ఫుల్ అయిపోయాయి. ఇక బొకారో ఎక్స్‌ప్రెస్, టాటా-ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్‌లకు జనవరి 11 వరకు బెర్తులు నిండిపోయాయి. డిబ్రుగర్-కన్యాకుమారి వివేక్ ఎక్స్‌ప్రెస్ కు (22504) బెర్తులు లేకపోవడంతో కొన్నితేదీల్లో రిగ్రెట్ ఏర్పడింది. ప్రతి సోమ, బుధవారాలు నడిచే షాలిమార్-త్రివేండ్రం (22642), ప్రతి శుక్ర, శనివారాలు నడిచే పాట్నా-ఎర్నాకులం (22644)తో పాటు ప్రతి గురువారం నడిచే షాలిమార్-నాగర్‌కోయిల్ గురుదేవ్ (12660), ప్రతి శనివారం నడిచే సిలిచర్-త్రివేండ్రం (12508), ప్రతి మంగళవారం నడిచే హటియా-ఎర్నాకులం (22837)కు జనవరి11 వరకు బెర్తులు నిండిపోయాయి.ఈ నేపథ్యంలో ప్రత్యేక రైలు ప్రవేశపెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

క్యాడెట్లకు పతకాలు

విశాఖపట్నం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): బెంగళూరులో జరిగిన అఖిల భారత వాయు సైనిక శిబిరంలో జరిగిన వివిధ పోటీల్లో బుల్లయ్య కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు పతకాలు సాధించారు. రేడియో కంట్రోల్ ఏరోబిక్స్ ఈవెంట్‌లో కేడెట్ ఎస్.నవీన్ రజత పతకం, స్కీట్ షూటింగ్‌లో ఎన్.భవ్య హరిణి కాంస్య పతకం సాధించారు. ఏరో మోడలింగ్ కంట్రోల్‌లైన్ ఆరోబిక్స్‌లో బి.మౌళి ప్రతిభ కనబరిచాడు. ఆంధ్ర, తెలంగాణ కేడెట్లకు కమాండర్‌గా సీనియర్ అండర్ ఆఫీసర్ కె.భాగ్యలక్ష్మివ్యవహరించారు.

సినిమా గైడ్

- **వేట్టయాన్ :** సంగం, రమాదేవి, వెంకటేశ్వర, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్, లక్ష్మి (గాజువాక), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), తాత (తగరపువలస)
- **విశ్వం :** మెలోడి, శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, శ్రీలక్ష్మీ నరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాల పట్నం),మోహిని కాంప్లెక్స్, లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **జనక అయితే గనక :** శారద, కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్ (గాజువాక), గణేష్ (తగరపువలస)
- **మా నాన్న సూపర్‌హీరో :** గోకుల్, మౌర్య (గోపాలపట్నం), విశేష్ (గాజువాక)
- **శ్వాగ్ :** శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నటరాజ్-2 (పెందుర్తి), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక)
- **దేవర :** జగదాంబ, శరత్, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), కన్య కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), రాములమ్మ (తగరపువలస)
- **సత్యం సుందరం :** శ్రీరామ

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 53, టమాటా 47, వంకాయలు (తెలుపు) 40, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 40, పచ్చిమిర్చి 56, కాకరకాయలు 42, బీరకాయలు 36, ఆనపకాయ 28, కాలీఫ్లవర్ 44, క్యాబేజీ 30, క్యారెట్ 58 దొండకాయలు 30, బంగాళ దుంపలు 30, అరటికాయ (పె) 8, మునక్కాడలు (కిలో) 70, అల్లం (పాతది) 100, బరబాటి 48, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 80, గోరుచిక్కుడు 36, దోసకాయలు 38, వె ల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 150, పొటల్స్ 62, కీరదోస 28, కాప్సికమ్ 80, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40, చిలగడదుంపలు 28, కంద 62, దేముడు చిక్కుడు 74, కొండఉసిరి 85, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, క్రపెండలం 30, మామిడి అల్లం 74, బొప్పాయి 35, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	115
ఫారం ధర	135
విత్ స్కిన్	240
స్కిన్‌లెస్	250



పశువులకు ఆవాసంగా మారిన అబ్దుల్ కలాం పార్కు



అధ్వానంగా తయారైన పార్కులోని ఆట స్థలాలు

అభివృద్ధికి నోచుకోని అబ్దుల్ కలాం పార్కు

» నిర్వహణ గాలికొదిలేసిన అధికారులు

» పశువులు, ఆకతాయిలకు అడ్డాగా మారిన వైనం

తుప్పలు, రాళ్లతో నిండిన ప్రాంతాన్ని గత 8 ఏళ్ల క్రితం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పార్కు ఏర్పాటుకు కృషి చేశారు. ఇక్కడొక బోరువెల్‌తో పాటు ప్రహరీ నిర్మాణం, లోపల వాకింగ్ ట్రాక్‌ను నిర్మించారు. ఆ తరువాత ప్రభుత్వం మారింది. ఈ పార్కు నిర్వహణను పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. ఇదీ 16వ వార్డులోని హెచ్‌బీ కాలనీలో గల అబ్దుల్ కలాం పార్కు పరిస్థితి.

వెంకోజీపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) :మూడేళ్ల క్రితం జీవీఎంసీ ఎన్నికలు జరిగిన తరువాత నూతనంగా ఏర్పడిన కార్పొరేటర్ మొల్లి లక్ష్మి ఇప్పటి వరకు పార్కును అభివృద్ధి చేసే చర్యలు మాత్రం పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పార్కులో ఆడుకునే షటిల్ బ్యాచ్, పాదచారుల అభ్యర్థన మేరకు మూడు ఓపెన్ జిమ్ వ్యాయామ సామాగ్రిని ఇక్కడ ఏర్పాటు చేశారు. అనంతరం పార్కులో సచివాలయం నిర్మాణం కోసం కార్పొరేటర్ సన్నాహాలు చేయడం, ఈ మేరకు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారితో శంకుస్థాపన కూడా చేయించారు. అయితే, పార్కులో సచివాలయం నిర్మాణం చేపట్టకూడదని కోర్టు తీర్పుతో దాన్ని విరమించుకున్నారు. కానీ పార్కులో మాత్రం ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. వాకింగ్ ట్రాక్‌లోని టైల్స్ ఎక్కడికక్కడ విరిగిపోయి గోతులుగా ఏర్పడ్డాయి. ఇది చాలదన్నట్టు అప్పుడప్పుడు సమీపంలోని ఉన్న స్థానికులు పార్కులో శుభకార్యాలను కూడా నిర్వహించుకోవడం, ముగిసిన తరువాత కనీసం



చెత్తాచెదారాలతో నిండిన పార్కులోని పరిసరాలు

అక్కడ వేసిన వ్యర్థాలను కూడా శుభ్రం చేయకుండా వెళ్లిపోవడంతో పార్కు అస్తవ్యస్తంగా మారుతుంది. దీంతో ఒక పార్కులా కాకుండా... ఒక డంపింగ్ సెంటర్‌గా పార్కు మారిపోయింది. దీంతో ఇక్కడకు వచ్చే పాదచారులు, మహిళలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకే ఇది ఓ పార్కుగా కనిపిస్తుంది. ఆ తరువాత పశువులకు, మందుబాబులకు అడ్డాగా మారిపోతుంది.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో నగరంలో ఈ పార్కుల అభివృద్ధిపై కాస్త దృష్టి సారించాలని, ఈ పార్కుకు పూర్వ వైభవం తీసుకురావాలని స్థానికులు, క్రీడాకారులు కోరుతున్నారు. పార్కులోకి గోవులను రాకుండా వాటి యజమానులకు అధికారులు హెచ్చరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అప్రమత్తతతో రొమ్ము క్యాన్సర్ నివారణ సాధ్యం

» విమ్స్ డైరెక్టర్ రాంబాబు



వైద్య పరీక్షలు నిర్వహణను పరిశీలిస్తున్న విమ్స్ డైరెక్టర్ డా.రాంబాబు

ఆరిలోవ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన అవసరమని, ప్రాథమిక దశలో గుర్తించినట్టయితే దీన్ని నివారణ సాధ్యమేనని విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ (విమ్స్) డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం విమ్స్‌లో రొమ్ము క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రొమ్ము క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించేందుకు ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రొమ్ముక్యాన్సర్ అవగాహన నెల సందర్భంగా మంగళవారం విమ్స్‌లో వైద్య శిబిరం నిర్వహించినట్టు తెలిపారు. దేశంలో ప్రతి 28 మంది స్త్రీలలో ఒకరు రొమ్ము క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్నట్టు పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఈ డిజిటల్ యుగంలో జీవనశైలిలో పెను మార్పులు రావడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. ఈ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడం, భయం, సామాజిక అపోహలు వ్యాధి వ్యాప్తి చెందడానికి కారణమవుతున్నాయన్నారు. పన్నెండేళ్ల కంటే ముందు రసజ్వల అయినవారు, పిల్లలు లేని మహిళలు, ఊబకాయం ఉన్న మహిళలు, మద్యం, పొగాకు అలవాటు ఉన్నవారికి రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం అధికంగా ఉందన్నారు. రొమ్ము క్యాన్సర్ నియంత్రణలో భాగంగా 45 ఏళ్లు నిండిన ప్రతి మహిళ డిజిటల్ మామోగ్రాం వైద్యపరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 50 మంది మహిళలు పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంకాలజిస్టు విద్యాసాగర్, డాక్టర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక వికాసం

» ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



'ఒంటికి యోగా మంచిదేగా..' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, రచయిత నరసింహారావు

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : మానసిక, శారీరక వికాసానికి యోగా దోహదపడుతుందని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు. ఎంవీపీ కాలనీలోని ఆయన కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ యోగా అవార్డు గ్రహీత, పీవీ నరసింహారావు జీవిత సాఫల్య పురస్కార గ్రహీత రచించిన 'ఒంటికి యోగా మంచిదేగా..' పుస్తకాన్ని ఆవిష్కరించారు. యోగా మాస్టర్ కాకర్ల ఉమామహేష్, యోగాచార్య సాంబశివరావు, విశాఖ జిల్లా యోగా కార్యదర్శి చిన్న శ్రీను, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో రెక్టార్ ఆకస్మిక తనిఖీలు



బోధన తీరును పరిశీలిస్తున్న రెక్టార్ కిశోర్‌బాబు

వెంకోజీపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఏయూ రెక్టార్ ఆచార్య ఎన్.కిశోర్‌బాబు మంగళవారం విశ్వవిద్యాలయంలోని పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జంతుశాస్త్రం, పర్యావరణ శాస్త్రం, బయో-కెమిస్ట్రీ, బోటనీ, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాలు సందర్శించారు. ఆయా విభాగాలలో సిబ్బంది హాజరు పట్టికలను, అక్కడ బోధన తీరు, అనుసరిస్తున్న విధానాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. ఆరోగ్యకర వాతావరణంలో బోధనా జరగాలన్నారు. ర్యాగింగ్‌కు సంబంధించి మార్గదర్శకాలు, శిక్షల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యాలయంలో విద్యార్థులు అందరూ స్నేహభావంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కిషోర్ బాబు నేతృత్వంలోని కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తోపుడుబండ్లను తొలగించడం అన్యాయం : సీఐటీయూ



నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నేతలు, తోపుడుబండ్ల వర్తక సంఘం ప్రతినిధులు

సిరిపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) :కోటక్ స్కూల్ ఎదురుగా రైల్వేగెస్ట్ హౌస్ పుట్‌పాత్‌పై ఉన్న 23 తోపుడు బండ్లను తొలగించడం అన్యాయమని సీఐటీయూ జోన్ కార్యదర్శి పి.వెంకట్రావు అన్నారు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. తొలగించిన తోపుడుబండ్లను యథావిధిగా కొనసాగించుకోవడానికి అవకాశం ఇవ్వాలని జీవీఎంసీ అధికారులను డిమాండ్ చేశారు. కేవలం ట్విట్టర్లో ఎవరో ఒక తెలియని వ్యక్తి ఈ తోపుడుబండ్లపై చేసిన కామెంట్స్‌పై రెండు గంటల్లో స్పందించి హుటాహుటిన జీవీఎంసీ అధికారులు, సచివాలయం అధికారులు, పోలీసులు వచ్చి తోపుడుబండ్లు తొలగించడం సరికాదన్నారు. గత 15 సంవత్సరాల నుంచి వ్యాపారం చేసుకొని ఈ సెంటర్‌లో బతుకుతున్న తోపుడుబండ్లను తొలగించడం అన్యాయమన్నారు. విశాఖ జిల్లా తోపుడుబండ్ల జిల్లా కార్యదర్శి ఏ.సింహాచలం, అప్పారావు, కె.రాజు, కార్మికులు పాల్గొన్నారు.

'మత్స్యకార జీవన విధానం' పుస్తకావిష్కరణ



రచయిత కోదండరావును సత్కరిస్తున్న ఆచార్యులు నరసింహారావు, అప్పారావు

వెంకోజీపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : మత్స్యకారుల పుట్టుక, వికాసం, అభివృద్ధిపై పిక్కి కోదండరావు రాసిన మత్స్యకార జీవనం విధానం పుస్తకాన్ని ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నరసింహారావు, ఏయూ తెలుగు శాఖాధ్యక్షులు జర్రా అప్పారావు అధ్యక్షతన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఒక కుగ్రామంలో అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన దళిత మత్స్యకార యువకుడైన కోదండరావు ఉన్నత చదువులు అభ్యసించడమే కాకుండా ఇటువంటి గ్రంథాన్ని రాయడం గొప్ప విషయమన్నారు. తన మత్స్యకార జాతి ప్రాశస్త్యం, విశిష్టత గురించి బాహ్య ప్రపంచానికి తెలియజేయాలన్న సదుద్దేశంతో గ్రంథాన్ని రాశారన్నారు. ఈ సందర్భంగా కోదండరావును ఘనంగా సత్కరించారు.

జీతాల నుంచి ఆదాయ పన్ను వసూలు దుర్మార్గం

» జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ ఆందోళన



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహిస్తున్న జీవీఎంసీ కాంట్రాక్ట్ కార్మికులు

సిరిపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ కార్మికుల జీతాల నుంచి ఇన్‌కమ్‌టాక్స్ డబ్బులు పేరుతో కట్ చేయడం చట్ట విరుద్ధమని రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్‌కమ్‌టాక్స్ పేరుతో కార్మికుల జీతాల నుంచి కట్ చేయడం విరుద్ధమని అయినప్పటికీ జీవీఎంసీలో కటింగ్ చేశారని దీనిపై సీఐటీయూ యూనియన్ క్లైమ్ చేయగా వచ్చిన డబ్బులను ఎస్ఎల్ఎఫ్‌లో పెట్టుకోవడం చాలా దుర్మార్గమన్నారు. కట్ చేసిన సొమ్ము సుమారు మూడు కోట్ల రూపాయలను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నామన్నారు.

విశాఖ నగర ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్‌సిక్స్ వంద రోజులైనా ఇంకా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. తక్షణమే అమలు చేయాలని లేనిపక్షంలో జగన్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. గరవ అధ్యక్షుడు పి.వెంకటరెడ్డి, అధ్యక్షులు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, ఎంవీ ప్రసాద్, నాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.కాగా ధర్నా అనంతరం సీఐటీయూ యూనియన్ కార్యవర్గంతో జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్‌తో చర్చలు నిర్వహించారు. ఎస్ఎల్ఎఫ్ గ్రూపు సభ్యులను పిలిపించి వారితో చర్చించి డబ్బులను కార్మికుల ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి ఆర్థిక అంశాలపై అవగాహన అవసరం

» కెరీర్ ఆపర్చునిటీస్ జాతీయ సదస్సులో వక్తలు



వెంకట్ నాగేశ్వర్ చలసానిని సత్కరిస్తున్న ఆచార్యులు

వెంకోజీపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఏయూ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం, అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా, స్ట్రాటాడిమ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ప్రైవేటు లిమిటెడ్ సంయుక్తంగా మంగళవారం 'ఫైనాన్షియల్ లెటర్స్ మ్యూచువల్ ఫండ్ అండ్ కెరీర్ ఆపర్చునిటీస్' అంశంపై జాతీయ సదస్సు నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా వెంకటనాగేశ్వర్ చలసాని, విశిష్ట అతిథులుగా ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ రాజేంద్ర బెండి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు తదితరులు పాల్గొని పలు సూచనలు చేశారు. ఫైనాన్షియల్ లిటరసీ మ్యూచువల్ ఫండ్ కెరీర్ ఆపర్చునిటీస్ అనేవి భారతదేశ ఆర్థిక వ్యవస్థను మూడు మూల స్తంభాలని, విద్యార్థులు వీటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. భవిష్యత్తు అంతా ఫైనాన్షియల్ లెటర్స్‌పై మాత్రమే ఆధారపడి ఉంటుందని, ప్రతి విద్యార్థి దీనిలో ప్రావీణ్యత సాధించాలని తెలియజేశారు. భారతదేశం 2047కి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించబోతుందని, దేశానికి డెమొగ్రాఫిక్ డివిడెండ్ 65 శాతం మంది యువత ఉన్నారని, దేశంలో 85 శాతం మంది అక్షరాశులు ఉంటే ఆర్థిక అక్షరాస్యత కేవలం 25 శాతం మాత్రమే ఉందని, ఈ విషయంలో వృద్ధి సాధించినట్లయితే భారతదేశ మరింత ముందుకు సాగుతుందని తెలియజేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

27 నుంచి నృత్యంలో ఉచిత శిక్షణ

వెంకోజీపాలెం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి) : విశాఖ జిల్లాలోని బాల నృత్య కళాకారులను ప్రోత్సహిస్తూ ఈ నెల 27 నుంచి రెండు నెలల పాటు బహుభాషా నృత్యాల్లో ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ డైరెక్టర్ ఆర్.జానకి పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన బాలలకు బహుభాషా నృత్యాల్లో గత 20 ఏళ్లుగా ప్రత్యేక శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలిస్తున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ విశాఖ జిల్లాకు చెందిన బాలలకు మల్టీ లింగ్వల్ డ్యాన్సులపై అవగాహన కలిగిస్తూ వారిని ఈ రంగాల్లో నిష్ణాతులుగా తయారు చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆమె తెలిపారు.

ప్రతి ఆదివారం విశాఖలోని ఎంవీపీ కాలనీ స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ డ్యాన్స్ శిక్షణ కేంద్రంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఏదైనా నృత్యాల్లో ప్రవేశం, ఆసక్తి గల పదహారేళ్లలోపు బాలలు ఈ శిక్షణా శిబిరానికి అర్హులన్నారు. రెండు మాసాలు పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన నృత్యాలపై బాలలకు అవగాహన కలిగిస్తూ వారికి నృత్య ప్రదర్శన అవకాశం కూడా కల్పించనున్నట్టు తెలిపారు. ఆసక్తి గల విశాఖ జిల్లాకు చెందిన బాలలు ఈ నెల 26లోగా ఫోన్ : 85229 90123లో సంప్రదించి ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని జానకి సూచించారు.

నిరుద్యోగులకు ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ

విశాఖపట్నం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : టెక్ మహీంద్రా ఫౌండేషన్ సహకారంతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఇంటర్ పాస్, డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 28 ఏళ్ల వయస్సులోపు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు గల కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్ మయూర్ పట్నాల తెలిపారు. టైపింగ్ స్కిల్స్, ఎంఎస్ ఆఫీస్, ఇంటర్‌నెట్ కాన్సెప్ట్స్, కమ్యూనికేటివ్ ఇంగ్లీష్, హెచ్‌టీఎంఎల్‌సీఎస్ఎస్, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, టెక్నికల్ స్కిల్స్, బేసిక్ అకౌంటింగ్ స్కిల్స్ కోర్సుల్లో 3 నెలల పాటు ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26లోగా ఎన్ఏడీ బాజీ జంక్షన్‌లోని తమ కేంద్రంలో గానీ, ఫోన్ : 99081 04113లో సంప్రదించాలని కోరారు.

దోమల నివారణతో వ్యాధులు దూరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జేవీ రత్నం

మద్దిలపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : దోమల నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని గ్రీన్‌క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం పిలుపునిచ్చారు. మద్దిలపాలెం అక్షర పాఠశాలలో మంగళవారం నిర్వహించినదోమల నివారణపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. అనాఫిలస్, క్యూలెక్స్, ఎడిస్ ఆడ దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, మెదడువాపు వంటి వ్యాధులు ప్రబలుతాయన్నారు. ఈ వ్యాధుల బారిన పడకూడదంటే దోమలను నివారించే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గాంబియా దేశానికి చెందిన సోషల్‌వర్క్ విద్యార్థిని ఆడమ్ బి సార్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

భోజన పథకం అమలు పరిశీలన



విద్యార్థులతో మాట్లాడుతున్న వెంకటశేషమ్మ

పెదవాల్తేరు, అక్టోబరు 22 : పెద్ద జాలారిపేటలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరును మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ వెంకటశేషమ్మ పరిశీలించారు. విద్యార్థులు ఆహారాన్ని ఇష్టంగా తింటున్నారు.. ఎవరైనా విడిచిపెడుతున్నారా అనేది పరిశీలించారు. ప్రతిరోజూ భోజనం ఎలా ఉంటుంది, సక్రమంగా పెడుతున్నారా? లేదా? అంటూ విద్యారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాల్య వివాహాలు, పోక్సో చట్టం, మద్యపానం, గంజాయి, మారక ద్రవ్యాలు తీసుకోవడం ద్వారా ఎదురయ్యే దుష్పరిణామాలను వివరించారు. సెల్‌ఫోన్ వినియోగం ద్వారా వచ్చే సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూర్ణామార్కెట్‌లో పోలీస్ నిఘా

జగదాంబ కూడలి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): సర్దార్ వల్లభాయ్ పటేల్ (పూర్ణా) మార్కెట్‌లో పోలీస్ నిఘా పెంచారు. అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు వన్‌టౌన్ పోలీసులు రంగంలోకి దిగారు. ఇక్కడ బ్లేడ్ బ్యాచ్ ఆగడాల వ్యవహారాన్ని ఆంధ్రజ్యోతి కథనం ద్వారా వెలుగులోకి తెచ్చింది. దీంతో వన్‌టౌన్ సీఐ బి.జి.వ్యర్ స్పందించి సోమవారం పోలీసులను అప్రమత్తం చేశారు. లోపల దుకాణాలను పరిశీలించి వ్యాపారులకు ధైర్యం చెప్పారు. ఎవరు మద్యం, గంజాయి సేవించినట్టు గుర్తించినా వెంటనే పోలీస్ స్టేషన్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని కోరారు. అక్కడ గస్తీని ముమ్మరం చేశారు.

పారిశుధ్య నిర్వహణ తీరుపై ఆగ్రహం

పూర్ణామార్కెట్ లోపల దుకాణాల వద్ద పారిశుధ్య నిర్వహణ పేలవంగా మారడంపై సిబ్బంది, ఇన్‌స్పెక్టర్ నిర్లక్ష్యాన్ని జోనల్ కమిషనర్ మందలించారు.

వైద్యబృందం తనిఖీలు

సీతమ్మధార, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో ఏడుగురు ఏఆర్‌టీ, స రోగేసి బృందంతో కలిసి సేవా విపీఏ కేంద్రం, (ఏఆర్‌టీ లెవెల్ 2), ఐక్యర్య పెర్టిలిటీ కేంద్రాలను తనిఖీలు చేపట్టి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆపరేషన్ థియేటర్, వార్డ్, స్కానింగ్ మెషిన్లను పరిశీలించారు. ఈ బృందంలో డాక్టర్ గీతా వందన, డాక్టర్ రాధ, రేడియాలజిస్ట్ డాక్టర్ టి.కిషోర్, పెథాలజిస్ట్ డాక్టర్ సోఫ్టీ, సోషియాలజిస్ట్ ఎలీవీ రమణి, ఎన్జీఓ కె.శివాజీ, మానిటరింగ్ కన్సల్టెంట్ డాక్టర్ వి.ఉమాపతి, డిపీఎం బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వం తీసుకుంటున్న విష్ణుకుమార్‌రాజు

సీతమ్మధార, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పార్టీ మండల నాయకుల నుంచి క్రియాశీల సభ్యత్వాన్ని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పరశురామరాజు, సురేష్ బాబు, రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల కమిషన్‌లో 'దాడి'కి పదవి

సీతంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ దక్షిణ విభాగం చైర్మన్‌గా దాడి సత్యనారాయణ నియమితులయ్యారు. నియామక పత్రాన్ని రాష్ట్ర చైర్మన్ సాయి రమేష్ నుంచి అందుకున్నారు. తాను ప్రజలకు అందించిన సేవలను గుర్తించి ఈ పదవికి ఎంపికచేయడం ఆనందంగా ఉందన్నారు. వినియోగదారులు నష్టపోయిన సందర్భంలో తగిన న్యాయం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

ఇన్‌ఫెక్షన్‌పై సిబ్బందికి అవగాహన

జగదాంబ కూడలి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి):రోగులకు సేవలందిస్తున్నప్పుడు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తగిన అవగాహన పెంచుకోవాలని 'హెూప్' ఆసుపత్రి వైద్యులు సూచించారు. ఇంటర్నేషనల్ ఇన్ఫెక్షన్ ప్రివెంట్ ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. నర్సింగ్ సిబ్బందికి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. చేతుల పరిశుభ్రత, మాస్క్‌లు, శానిటైజర్ వినియోగం ఆవశ్యకతను వివరించారు.

మత్స్యశాఖలో హిందీ సదస్సు

మహారాణిపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జాతీయ మత్స్య పరిశోధన సంస్థలో మంగళవారం హిందీ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కమాండర్ అజామతుల్లాహన్ సదస్సును ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో హిందీభాష వినియోగానికి అనుసరించవలసిన విధానాలపై చర్చించారు. ఈ సదస్సులో డాక్టర్ లలిత్‌కుమార్, వీరేంద్ర, ఖాజీ, భామిరెడ్డి పాల్గొన్నారు.

'ఎంపీ పదవితో భూముల కబ్జా'

సీతంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఎంపీగా ఉన్నప్పుడు ఎంవీవీ సత్యనారాయణ అధికారాలను జేబిరించి, ప్రభుత్వ భూములను కబ్జా చేశారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణ బిల్డర్‌గా ఉన్న ఎంవీవీ పేదల భూములను కబ్జా చేశారని ఆరోపించారు. జీవీఎంసీ పార్కు స్థలాన్ని శ్మశాన వాటికను కబ్జా చేసి వెంచర్ వేసి రూ. కోట్లు కూడబెట్టారన్నారు. గన్నమనేని వెంకటేశ్వరావు అలియాస్ జీవీతో కలిసి కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆతడి కబ్జాలు, నేరాలపై విచారణ జరగాలన్నారు.

కుటుంబ సభ్యుల చెంతకు మానసిక రోగి

అక్కయ్యపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఏయూటీడీ నిరాశ్రయుల వసతి గృహంలో ఆశ్రయం పొందుతున్న మానసిక రోగి బసిల్లాను తన కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు. నెలలు నిండిన గర్భిణీ నిస్సహాయ స్థితిలో రైల్వేస్టేషన్‌లో తిరుగుతుండడం చూసి సిబ్బంది చూసి వసతిగృహానికి తరలించారన్నారు. మానసిక రోగి కావడంతో కేజీహెచ్‌లో శస్త్రచికిత్స ద్వారా ప్రసవం చేయించినట్టు తెలిపారు. అనంతరం వసతి గృహానికి తీసుకొచ్చి తల్లీ బిడ్డలను తమ సంరక్షణలో ఉంచామన్నారు. త్రిపురాపోలీసు ప్రతినిధులు ఆమెకు వైద్యం అందించి ఒడిశాలోని కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించినట్టు పేర్కొన్నారు.

ఇక్కడే చదవాలని ఉంది!

రమాదేవి భానోజీరావు పాఠశాల విద్యార్థుల ఆకాంక్ష

(ఆంధ్రజ్యోతి-డాబాగార్డెన్స్)

కాలానుగుణ మార్పులను అందిపుచ్చుకోకపోతే కష్టాలు తప్పవని చెప్పడానికి జీవీఎంసీ పరిధి 31వ వార్డు డాబాగార్డెన్స్‌లోని రమాదేవి భానోజీరావు పాఠశాల నిదర్శనం. సుమారు ఆరు దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ పాఠశాలను వర్తిన్నతి చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. 1962లో ఇక్కడ ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు. 2009లో ఆరు నుంచి ఎనిమిది తరగతి వరకు వర్తిన్నతి కల్పిస్తూ ప్రాథమికోన్నత పాఠశాలగా మార్పుచేశారు. ఇది కొంతవరకు విద్యార్థులకు ఊరట కలిగించినా, 9, 10 తరగతులు నేటికీ ప్రారంభించకపోవడంతో నిట్టూరుస్తున్నారు. ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు హాయిగా చదువుకునే తాము, ఇక్కడ నుంచి వేరే పాఠశాలకు వెళ్లడం ఒకింత బాధగానూ, మరోవైపు అక్కడ సరిగ్గా ప్రవేశాలు దొరక్క అవస్థలు పడుతున్నట్టు చెప్పారు. నిజానికి గత పది, పదిహేనేళ్లలో సమాజంలో అనేక మార్పులు సంభవించాయి. చదువు విలువ తెలుసుకోవడం, జనాభా పెరుగుదల, నగరం విస్తరించడం.. ఇలా.. అనేక సామాజిక, ఆర్థిక, సాంఘిక మార్పులు చోటు చేసుకున్నాయి. కానీ పాలకులు వాస్తవ పరిస్థితులను సమీక్షించి తగిన సమయంలో అనుకూల నిర్ణయం తీసుకోకపోవడం ఇప్పుడు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది.



డాబాగార్డెన్స్‌లోని రమాదేవి భానోజీరావు ప్రాథమికోన్నత పాఠశాల

పాఠశాలలో వసతులు

పాఠశాలలో ఒకటి నుంచి 8వ తరగతి వరకూ మొత్తం 480 మంది విద్యార్థులు ఉన్నారు. ఒకటి, రెండు, మూడు తరగతులకు మూడేసి గదులు, 4 నుంచి 7 తరగతులకు రెండు చొప్పున గదులు కేటాయించారు. లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ కూడా ఇక్కడ ఉన్నాయి. ఒకటి నుంచి 8వ తరగతి వరకు చదువుకున్న తమకు ఒక్కసారిగా 9, 10 తరగతుల కోసం వేరే పాఠశాలకు వెళ్లడం, ప్రవేశాలు లభించకపోవడం ఇబ్బందికరంగా ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు. తమ పాఠశాలనే అప్‌గ్రేడ్ చేయడం ద్వారా మొత్తం పాఠశాల విద్యను ఇక్కడ చదివే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి కృషి చేస్తా..

జీవీఎంసీ ఆర్‌డీఏయాపీ పాఠశాల వర్తిన్నతికి గల అవకాశాలపై అధికారుల ద్వారా తెలుసుకుంటా. ఒకటి నుంచి పదో తరగతి వరకు ఇక్కడే చదువుకోవడం ద్వారా విద్యార్థులకు మేలు కలుగుతుంది. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. విద్యార్థులు, తల్లిదండ్రుల కోరిక మేరకు తగిన చర్యలు తీసుకుంటా.



- వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ

ఉన్నత పాఠశాల విద్య అంతా ఉండాలి

పాఠశాలలో విద్యాబోధన బాగుంది. ఇక్కడ 4వ తరగతి నుంచి చదువుకుంటున్నా. ఇక్కడే ఉన్నత పాఠశాల విద్య పూర్తిగా చదువుకోవాలని ఉంది. ఇందుకు తగినఅవకాశం కల్పించాలి.



-ఎం.డి.ఆలమ్, 6వ తరగతి

9, 10 తరగతులు పెట్టండి

ఒకటో తరగతి నుంచి ఇక్కడే చదువుతున్నాను. పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయి. ఇందులో 9, 10 తరగతులు లేకపోవడంతో ఇక్కడ నుంచే వేరే పాఠశాలకు వెళ్లాలంటే ఏదోలా ఉంటుంది. ఇక్కడే పూర్తిస్థాయిలో తరగతులు పెడితే నాకు ఇష్టం.



-ఎం.ఆదిశేషు, 7వ తరగతి

ఐఏఎస్ అధికారి శంకరన్‌కు ఘన నివాళి



మాట్లాడుతున్న ఏయూ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎంపీ రాజు

సీతంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగాన్ని అంబేడ్కర్ కోణంలో అమలు జరిపిన ఉత్తమ ఐఏఎస్ అధికారి ఆర్.శంకరన్ నిజమైన అంబేడ్కర్ వాది అని ఆంధ్రా యూనివర్సిటీ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎంపీ ఆర్ రాజు పేర్కొన్నారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో విదసం ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఐఏఎస్ శంకరన్ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రిటైర్డ్ పోస్టుమాస్టర్ జనరల్ ముత్యాల వెంకటేశ్వర్లు, జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.రామారావు, రెసిడెన్షియల్ స్కూల్ జిల్లా సమన్వయ అధికారి రూపవతి, హైకోర్టు న్యాయవాది పిచ్చుక శ్రీనివాసరావు, పలు దళిత సంఘాల నేతలు శంకరన్‌కు నివాళులర్పించారు. విదసం కన్వీనర్ బూసి వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఐఏఎస్ పూర్తి చేసి విధుల్లో చేరిన ప్రతి అధికారికి రోల్ మోడల్ శంకరన్ అని పేర్కొన్నారు. ఆయన జీవిత విశేషాలపై జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, భారత రాజ్యాంగ పుస్తకాలు అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

'పది నాణేలపై వదంతులు నమ్మొద్దు'



నాణేలను అందజేస్తున్న ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్

సీతమ్మధార, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): పది రూపాయిల నాణేలు చెల్లవనేది వదంతి మాత్రమేనని, ఎలాంటి లావాదేవీలకైనా వీటిని వాడవచ్చని ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్ స్పష్టంచేశారు. సీతంపేటలోని ఇండియన్ బ్యాంక్‌లో పదిరూపాయిల నాణేలపై అవగాహన ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్ ఖాతాదారులకు పది రూపాయల నాణేలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ పది రూపాయిల నాణేలను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే చట్టప్రకారం రూపొందించి చలామణిలోకి తెచ్చిందన్నారు. వీటి గురించి ఎలాంటి అపోహలు వద్దని, చలామణీ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

'నాటక బంధం' పుస్తకావిష్కరణ



ప్రసంగిస్తున్న సిక్కిం రాష్ట్ర మాజీ డీజీపీ అక్షేత్రి సుధాకర్

సీతంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో విశాఖ చైతన్య సమితి ఆధ్వర్యంలో పాత్రికేయుడు, నాటకరంగ విశ్లేషకుడు బీవీ అప్పారావు రచించిన 'నాటక బంధం' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు పొత్తూరు రాజేంద్రప్రసాద్ వర్మ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిక్కిం మాజీ డీజీపీ అక్షేత్రి సుధాకర్ చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నాటక రంగం, జర్నలిజం గురించి భావితరాలకు తెలియజేసేలా మరిన్ని పుస్తకాలు రావాలన్నారు. పొత్తూరు రాజేంద్ర ప్రసాద్ వర్మ మాట్లాడుతూ బీవీ అప్పారావు, తాను ఒకే పత్రికల్లో పనిచేశామన్నారు. నాటక రంగాన్ని ఎంతగానో ఇష్టపడి స్ఫూర్తితో తీసుకువెళ్లాలో పుస్తకం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చైతాల విజయకుమార్, సీహెచ్ కృష్ణ ప్రసాద్, వి.వి.రమణమూర్తి పుస్తకంలోని అంశాలను వివరించారు. పుస్తక రచయిత అప్పారావు తన స్పందన తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి ప్రతిని గవర కంచర పాలెం గ్రామ అభ్యుదయ సంఘం అధ్యక్షులు దాడి సూర్య అప్పారావుకు, ఇతర అతిథులకు అందజేశారు. సమితి కోశాధికారి కొణతాల సూర్యనారాయణ, కార్యదర్శి పీరవి, నాటక రంగ ప్రముఖులు మేడా మస్తాన్ రెడ్డి, స్వామి, ఎంఎస్ ప్రకాష్, హరిచంద్ర ప్రసాద్, సాహిత్య ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

'ఎంతపనిచేశావు చంటి' అలరిస్తుంది



ప్రసంగిస్తున్న చిత్ర హీరో శ్రీనివాస్

డాబాగార్డెన్స్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): అందరిలో సాధారణంగా ఉన్న పాయింట్ తీసుకుని నిర్మించిన 'ఎంత పనిచేశావ్ చంటి' చిత్రం తప్పకుండా అలరిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈ చిత్రం విడుదల ముందస్తు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా దాడి సత్యనారాయణ, వీవీ రమణమూర్తి, మేకా, శంకరరావు, యాదవ్‌కుమార్, సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్ర హీరో శ్రీనివాస్ ఈ సినిమా పూర్తిగా విశాఖలో చిత్రీకరించినట్టు తెలిపారు. ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు వస్తున్నామని, అందరూ చూడదగ్గ సినిమా అన్నారు. హీరోయిన్ నిహారిక మాట్లాడుతూ జీవిత కాలంలో కుటుంబ సమేతంగా చూసే సినిమాలు రాలేదని, ఆ లోటును ఇలాంటి సినిమా చేయడం ఆనందంగా ఉందన్నారు. డైరెక్టర్ ఉదయకుమార్ మాట్లాడుతూ ఇది పూర్తిగా కుటుంబ చిత్రమన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ సభ్యులు సూర్య, బి.సూర్యనారాయణ, పవన్‌సిద్ధార్, గోవిందరావు, నాగరాజు, ప్రదీప్, రేఖా, శాంతి తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరిస్తే ప్రాణరక్షణ



హెల్మెట్ ఆవశ్యకతను తెలియజేస్తూ చైతన్య ప్రదర్శన

సీతంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరిస్తే తమను తామ రక్షించుకోవడమే కాకుండా, కుటుంబానికి కూడా భరోసా ఇచ్చినవారవుతారని మెక్‌డొనాల్డ్స్ మేనేజర్ ఢిల్లీశ్వరరావు, ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. నగరంలోని ద్వారకానగర్, డైమండ్ పార్కు, మద్దిలపాలెం, సత్యం కూడలి ట్రాఫిక్ పాయింట్ల వద్ద మెక్‌డొనాల్డ్స్ బృందం ఆధ్వర్యంలో ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ప్రాధాన్యాన్ని తెలుపుతూ మెక్‌డొనాల్డ్స్ బృందం ప్లకార్డులు ప్రదర్శించింది.

ప్రభుత్వం న్యాయం చేయాలి

» తణుకు టీడీఆర్ బాధితుల అభ్యర్థన

డాబాగార్డెన్స్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): అప్పులు చేసి టీడీఆర్ బాండ్లు కొన్నామని, రెండున్నరేళ్లుగా వడ్డీలు కట్టుకోలేక రోడ్డున పడ్డామని, కూటమి ప్రభుత్వం తమను ఆదుకోవాలని తణుకు టీడీఆర్ బాధితులు అభ్యర్థించారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో రాజశేఖర్, శివానంద్, వెంకటమణి, సత్యా శ్రీధర్, దిలీప్‌కుమార్, పృథ్వీ, హనుమంతరావు, రామకృష్ణలు మాట్లాడారు. తామంతా (బిల్డర్లు) ప్రభుత్వ పోర్టల్ నుంచి అధికారికంగా బాండ్లు కొనుగోలు చేసి, తమ ప్రాజెక్టుల వినియోగానికి లింక్ చేశామని తెలిపారు. టీడీఆర్ జారీలో ఉల్లంఘనలు జరిగినట్టు పేర్కొంటూ గత ప్రభుత్వం 2022 ఫిబ్రవరిలో బాండ్లను బ్లాక్ చేసిందన్నారు. ఇందులో తణుకు మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేసినట్టు ప్రభుత్వం పేర్కొందన్నారు. అధికారికంగా కొనుగోలు చేసిన తమకు టీడీఆర్ బాండ్లను రద్దు చేస్తూ ఈ నెల 14న కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో బిల్డర్లకు భారీగా ఆర్థిక నష్టాలు సంభవిస్తాయని, దాదాపు 800 ప్రాజెక్టులపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు.

రామ..రామా.. ఇలాగేనా శుభ్రత!

మాధవధార, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): దేవాలయాలంటే పవిత్రతకు చిరునామా. అలాంటి శుభ్రత లేకపోగా, చెత్త, వ్యర్థాలతో ఆలయ పరిసరాలు జుగుప్స కలిగిస్తున్నాయి. గ్రేటర్ 49వ వార్డు బర్మాక్యాంప్ మెయిన్ రోడ్డులో ఉన్న నూకాంబిక దేవస్థానం సన్నిధిలో రామాలయం వద్ద దుస్థితి ఇది. మందిరానికి వచ్చే భక్తులు ఈ పరిసరాల్లో అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి ఉంది. ఆలయాన్ని ఆనుకుని ఉన్న ఆక్రమిత దుకాణాలు ఉన్నాయి. పరిసరాల్లో రోడ్డు, వీధుల అపరిశుభ్రతకు ఆలవాలంగా ఉన్నాయి. ఆలయం చుట్టూ పెద్ద ఎత్తున వ్యర్థాలు పోగుపడి ఉన్నాయి. ఆ పక్కనే ఉన్న పాత వీహెచ్‌సీ భవనం పరిసరాలు, ఎలక్ట్రికల్ నివాసిత కాలనీ దారులు చెత్తగా ఉన్నాయి. ఈ వార్డు శానిటేషన్ బాధ్యతలు చూస్తున్న అధికారులకు స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదు. ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



రామమందిరం పక్కనే పేరుకున్న చెత్త

చిల్డ్రన్ పార్కులో ఆకట్టుకున్న కర్రసాము ప్రదర్శన

అక్కయ్యపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) సంపత్ వినాయకుడు పీబీ రాజు ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న గ్రీన్‌ఫీల్డ్ చిల్డ్రన్ పార్కులో మంగళవారం కర్రసాము ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు పలు విన్యాసాలు ప్రదర్శించారు.



విన్యాసాలు ప్రదర్శిస్తున్న క్రీడాకారులు

ఉక్కులో వీఆర్‌ఎస్..

5వ పేజీ తరువాయి

నుంచి స్పందన వస్తుందో తెలుసుకోవడానికి, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవడానికి చేపట్టిన ప్రక్రియగా పేర్కొంది.

వీఆర్‌ఎస్ తీసుకుంటే ఏమి ఇస్తారు?

యాజమాన్యం చెప్పినట్టుగా వీని వీఆర్‌ఎస్ తీసుకుంటే ఉద్యోగులకు ఏమి వస్తుందో స్పష్టత ఇవ్వలేదు. అయితే జిటీవల గుజరాత్‌లోని ఒక ప్రభుత్వ రంగ సంస్థలో వీఆర్‌ఎస్‌కు ఇచ్చినట్టుగానే ఇక్కడ కూడా ఇస్తారని ప్రచారం జరుగుతోంది.

● వీఆర్‌ఎస్ తీసుకునే ఉద్యోగి ఎన్ని సంవత్సరాల సర్వీసు పూర్తిచేశాడో లెక్కించి, ఏడాదికి 35 రోజుల జీతం చొప్పున ఇస్తారు.

● వీఆర్‌ఎస్ తీసుకున్న తేదీ నుంచి సదరు ఉద్యోగి పదవీ విరమణ తేదీ వరకు ఎన్ని సంవత్సరాలు మిగిలి ఉన్నాయో..ఏడాదికి 25 రోజుల వేతనం చొప్పున ఇస్తారు.

● ఉద్యోగికి ఇచ్చే నష్టపరిహారం కనీస మొత్తం రూ.25 వేలు ఉంటుంది. మొత్తం అన్ని లెక్కలు వేసి 250 రోజుల వేతనం ఇస్తారు. ఈ రెండింటిలో ఏది ఎక్కువైతే అది అందజేస్తారు.

● అయితే ఉద్యోగికి పరిహారంగా వచ్చే మొత్తం..అతడికి మిగిలిన సర్వీసులో ప్రస్తుత కేడర్ ద్వారా వచ్చే జీతానికి మించకుండా చూస్తారు.

● వీఆర్‌ఎస్ పథకానికి లెక్కించే జీతంలో బేసిక్ పే, కరువు భత్యం మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. నెలకు 30 రోజుల చొప్పున లెక్కిస్తారు.రిఎస్

మహాశక్తిపై కసరత్తు

... 5వ పేజీ తరువాయి

కుటుంబాలకు బియ్యం కార్డులు లేవు. ఇక విశాఖ జిల్లాలో అన్ని చమురు కంపెనీలకు సంబంధించి 55 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. వీటి పరిధిలో సాధారణ గ్యాస్ కనెక్షన్లు 8,90,341 ఉన్నాయి. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లోని ఐదు ఏజెన్సీల పరిధిలో సింగిల్ సిలిండర్లు ఉన్నవి 2,988, డబుల్ సిలిండర్లు ఉన్న కనెక్షన్లు 39,956 ఉన్నాయి. నగరంలో సింగిల్ సిలిండర్లు ఉన్నవి 2,21,616, డబుల్ సిలిండర్లు ఉన్న కనెక్షన్లు 4,94,632 ఉన్నాయి. దీపం పథకం కింద గ్రామీణ ప్రాంతంలో 7,632, నగరంలో 1,24,117 కనెక్షన్లు ఉన్నాయి. కేంద్రం అందించే ఉజ్వల పథకం కింద జిల్లాలో 15,220 కనెక్షన్లు ఉన్నాయి. వీరికి మాత్రం ప్రతి సిలిండర్‌పై కేంద్రం రూ.300 సబ్సిడీ ఇస్తోంది. 'మహాశక్తి' పథకం లబ్ధిదారులు ఈనెల 24వ తేదీ నుంచి సిలిండర్ బుక్ చేసుకోవచ్చునంటున్నారు. అయితే లబ్ధిదారులపై ఇంకా పూర్తిస్థాయిలో స్పష్టత రావాల్సి ఉంది.

వేతన వెతలు

... 5వ పేజీ తరువాయి

ఎస్ఏడబ్ల్యు (శానిటరీ అటెండర్ కమ్ వాచ్‌మెన్)గా 54 మంది చేరారు. ఈ ఎంపిక ప్రక్రియ జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో సాగింది. పదో తరగతి మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం భర్తీచేశారు. గత ఏడాది సెప్టెంబరులో వీరంతా విధుల్లో చేరారు. పదమూడు నెలలు పూర్తయింది. అయితే, ఇప్పటివరకూ సదరు ఉద్యోగులకు ఒక్క నెల వేతనం కూడా అందలేదు. ఈ సమస్యపై అప్పట్లో మంత్రులు, ఉన్నతాధికారులను కలిశారు. ఫైల్ ఆర్థికశాఖ వద్ద ఉందని కొన్నాళ్లు, కలెక్టరేట్‌లో పెండింగ్‌లో ఉందని మరికొన్నాళ్లు చెబుతూ వచ్చారు. ఈలోగా ఎన్నికలు వచ్చాయి.

కార్పొరేషన్‌లో చేర్చిన గత ప్రభుత్వం

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ నోటిఫికేషన్ ప్రకారం జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో ఎఫ్ఎన్ఓ, ఎంఎన్ఓ, ఎస్ఏడబ్ల్యు నియామక ప్రక్రియ సాగింది. వీరిని ఆరోగ్య శాఖకు అటాచ్ చేసి ఉంటే జీతాలు అక్కడి నుంచి చెల్లించేవారు. కానీ, వైసీపీ ప్రభుత్వం వీరిని ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్‌సోర్సింగ్ సర్వీసెస్‌లో చేర్చింది. దీంతో వారి జీతాలు ఆ కార్పొరేషన్ నుంచి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జీతాలను చెల్లించలేదు. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ కార్పొరేషన్‌ను పూర్తిగా క్లోజ్ చేసింది. దాంతో తమ పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదని వారంతా ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రెండు వారాల కిందట కలెక్టరేట్‌ను కలిశారు. జిటీవల మంగళగిరిలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కలిసి తమ ఇబ్బందులను వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించారని, ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడి జీతాలు చెల్లించేలా చూస్తామని హామీ ఇచ్చారని లక్ష్మణ్ అనే ఉద్యోగి వెల్లడించారు.

గణిత పోటీలు



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు, అధ్యాపకులు

జ్ఞానాపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జ్ఞానాపురంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో మంగళవారం అంతర కళాశాల గణిత పోటీలు నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ డా.షైజ తెలిపారు. విద్యార్థుల్లో మేధా కౌశలాన్ని, అంతర్గత ప్రతిభా పాటవాలను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని ఆమె అన్నారు. పోటీల్లో ఏవీఎన్, బీవీకే, ప్రిజం, ఆదిత్య, సమత కళాశాలల నుంచి వివిధ పోటీల్లో డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ హేమ, గణిత విభాగాధ్యక్షురాలు దాసరిశ, డా.పి.కె. జయలక్ష్మి, సౌజన్య, యోబన, లక్ష్మీ, డా.గౌరీశంకర్, శ్రీరామ్, సునీల్, భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

దారంతా పేరుకున్న మట్టి



ఉడాకాలనీ బస్టాపు దగ్గర మట్టి

మాధవధార, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గ్రేటరు 51వవార్డు ఉడాకాలనీ నివాసిత ప్రాంతాల్లో రోడ్లు మట్టితో నిండుతున్నాయి. దాదాపు ఈ కాలనీలో ప్రతి వీధిలో కొత్తగా నిర్మాణాలు జరిపిన యజమానులు, బిల్డర్లు రోడ్లపై డంప్ చేస్తున్న ఇసుక, క్రషర్ బుగ్గి వర్షాలకు చిందరవందరగా మారి మట్టిమయంగా పేరుకుంటున్నాయి. రోడ్లను ఆక్రమించి నేరుగా అన్‌లోడింగ్ చేస్తున్న ఇసుక దారంతా పరచుకుంటోంది. ఉడాకాలనీ భారత్ గ్యాస్ గోడౌన్ రోడ్డు, సింహాద్రి పార్కు రోడ్డు, ఉడాకాలనీ ఉస్ట్ పార్క్ రోడ్డు వద్ద ఈ సమస్య తీవ్రంగా ఉంది. పేరుకుంటున్న మట్టి, క్రషర్ బుగ్గిలో వాహనదారులు ప్రమాదాలు పడిపోతున్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సచివాలయ అధికారులు దాసుకోని చూసీ చూడనట్టు ఇసుక ఫిర్యాదులు పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీంతో కొత్తగా జీవీఎంసీ నిధులతో వేర్పిడిచిన ఈ ప్రాంత విటి రోడ్లు నామరూపాల్లేకుండా తయారవుతున్నాయి. నివాసితల సౌలభ్యం కోసం వేసిన రోడ్లు కొందరు వ్యాపారుల అడ్డాగా మారుతున్నాయని ఈ ప్రాంత నివాసితులు ఫిర్యాదు చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

స్టీల్ ప్లాంటులో నకిలీ ఉద్యోగులు!



నిర్వాసితుల పేరిట నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి వందలాది మంది విధులు నిర్వహిస్తున్న వైనం

అన్యాయమైపోతున్న నిజమైన నిర్వాసితులు

చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్న ఉక్కు అధికారులు

పోలీస్ కేసులు పెడుతున్న పలువురు ఆర్-కార్డుదారులు

ఉక్కుటౌన్‌షిప్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉక్కు కర్మాగారం నిర్మాణం కోసం ఇల్లు, భూములు కోల్పోయిన నెలిముక్కు ప్రాంతానికి చెందిన అక్కమ్మ (పేరు మార్చాం)ను నిర్వాసితురాలుగా గుర్తించి ఆర్-కార్డు (రీహేబిలిటేషన్ కార్డు)ను అధికారులు మంజూరు చేశారు. అయితే అప్పట్లో ఆమెకు ఉక్కు కర్మాగారంలో ఎటువంటి ఉపాధి లభించలేదు. అక్కమ్మకు ఒక కుమార్తె ఉండడం.. ఆమె చదువుకోకపోవడంతో ప్లాంటులో ఉపాధి దొరకలేదు. ఈ క్రమంలో అక్కమ్మ మనవడు ఇప్పుడు తన అమ్మమ్మకు చెందిన ఆర్-కార్డును తన పేరిట మార్పు చేసుకునేందుకు ప్రయత్నించాడు. అయితే అక్కమ్మ ఆర్-కార్డు ఎప్పుడో తన మనవడు పేరిట మార్పు చేయడంతో పాటు ఆ వ్యక్తి అదే కార్డుపై ప్లాంటులో ఉద్యోగం చేస్తున్నట్టు ఉక్కు అధికారులు స్పష్టం చేశారు. దీంతో అక్కమ్మతో పాటు మనవడు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తమకు తెలియకుండా ఎవరో తన ఆర్-కార్డును నకిలీ పత్రాలతో బదలాయించుకుని స్టీల్‌ప్లాంటులో ఉద్యోగం చేస్తుండడం దారుణమని, దీనివల్ల ఇప్పుడు తన అసలైన మనవడికి ఉపాధి ఎలా దొరుకుతుందని అక్కమ్మతో పాటు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉక్కు నిర్వాసితురాలైన అక్కమ్మ మనవడి పేరిట ఎవరో తప్పుడు పత్రాలతో ఉక్కు కర్మాగారంలో ఉద్యోగం చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది.

ఇదే విధంగా వందలాది తప్పుడు పత్రాలు సృష్టించి స్టీల్ ప్లాంటులో ఉద్యోగాలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్లాంట్ కోసం సర్వం కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం అప్పట్లో నిర్వాసితులుగా గుర్తించి ఆర్-కార్డులు మంజూరు చేస్తే వీరిలో కొంతమంది మాత్రమే కర్మాగారంలో ఉద్యోగాలు చేస్తున్నారు. ఉద్యోగాలు రాని వారందరూ తమ వారసులకు ఆర్-కార్డును బదిలీ చేసుకోగా, ఇంకా కొంతమంది ఇప్పటికీ చేయించుకుంటున్నారు. ఇలా ఆర్-కార్డులను తమ వారసుల పేరిట బదిలీ చేయించుకుంటున్న క్రమంలోనే డమ్మీ ఉద్యోగుల భాగోతం బయటపడుతుంది. తమ ఆర్-కార్డుల పేరిట నకిలీ పత్రాలు సృష్టించి పలువురు ఉక్కు కర్మాగారంలో ఉద్యోగాలు చేస్తున్నారని, దీనివల్ల అసలైన తమ వారసులకు అన్యాయం జరుగుతుందని, అందువల్ల దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలంటూ పలువురు స్టీల్‌ప్లాంట్ భూ సేకరణ అధికారులకు ఫిర్యాదులు చేసినట్టు తెలిసింది. ఈ మేరకు సంబంధిత అధికారులు విచారణ చేసి నకిలీ పత్రాలతో ఉద్యోగాలు పొందిన వారిని గుర్తించి, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉక్కు యాజమాన్యానికి లేఖలు రాసినట్టు తెలియవచ్చింది. అయితే దీనిపై ఉక్కు అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో వెనకంజ వేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నకిలీ పత్రాలు సృష్టించి ఎంతోమంది కర్మాగారాలు ఉద్యోగాలు చేస్తున్నట్టు తెలిసినా ఉక్కు అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం దారుణమని పలువురు విమర్శిస్తున్నారు.

ఇటీవల పెదగంట్యాడ ప్రాంతానికి చెందిన ఓ మహిళ తన ఆర్-కార్డును వేరే వ్యక్తి తన అనుమతి లేకుండా బదిలీ చేయించుకుని.. ప్రస్తుతం స్టీల్‌ప్లాంటులో మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్నాడని, సంబంధిత వ్యక్తితో పాటు మార్పు చేసిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ నగర పోలీస్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఇలా నకిలీ పత్రాలు సృష్టించి స్టీల్‌ప్లాంటులో ఉద్యోగాలు పొందుతుండడం వల్ల నిజమైన నిర్వాసితులకు అన్యాయం జరుగుతుందని పలువురు ఆర్-కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిజమైన నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరుతున్నారు.

నకిలీ ఉద్యోగుల వల్ల నిర్వాసితులకు అన్యాయం

-బూసి వెంకటరావు, ఉక్కు కార్మిక సంఘ నాయకుడు



స్టీల్‌ప్లాంట్‌లో కొంతమంది ఆర్-కార్డులను నకిలీ పత్రాలతో మార్పు చేసుకుని ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో నిజమైన ఉక్కు నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ప్లాంటులో నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ఉద్యోగాలు చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇటువంటి ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే నగర పోలీస్ కమిషనర్‌ను కోరాం.



వల్లీ, దేవసేనలతో సుబ్రహ్మణ్యస్వామి

సుబ్రహ్మణ్యునికి ప్రత్యేక పూజలు

ఎన్.ఎ.డి.జంక్షన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎన్ఏడీలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మంగళవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు, క్షీర, పంచామృతాభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద వందలాది మందికి అన్న సమారాధన చేపట్టారు.

ముగిసిన పోలమాంబ ఉత్సవాలు

పెదగంట్యాడ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): నెల్లిముక్కులో ఐదు రోజుల పాటు ఘనంగా జరిగిన పోలమాంబ ఉత్సవాలు మంగళవారం రాత్రితో ముగిశాయి. ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. నెల్లిముక్కులోని అన్ని వీధుల్లోనూ అమ్మవారిని ఊరేగించారు. ఉత్సవ కమిటీ సభ్యులు పులి వెంకటరమణారెడ్డి, చినపెంటయ్య, శ్రీరామరెడ్డి, అప్పలరెడ్డి, పిట్లా కుంచారావు, రాజా రెడ్డితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **వేట్టయాన్ :** సంగం, రమాదేవి, వెంకటేశ్వర, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్ లక్ష్మి (గాజువాక), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), తాత (తగరపువలస)

● **విశ్వం :** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, శ్రీలక్ష్మీ నరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),మోహిని కాంప్లెక్స్, లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

● **జనక అయితే గనక :** శారద, కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్ (గాజువాక), గణేష్ (తగరపువలస)

● **మా నాన్న సూపర్‌హీరో :** గోకుల్, మౌర్య (గోపాలపట్నం), విశేష్ (గాజువాక)

● **శ్వాగ్ :** శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నటరాజ్-2 (పెందుర్తి), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక)

● **దేవర :** మెలోడి, జగదాంబ, శరత్, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), కన్య కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 53, టమాటా 47, వంకాయలు (తెలుపు) 40, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 30, పచ్చిమిర్చి 58, కాకరకాయలు 42, బీరకాయలు 34, ఆనపకాయ 28, కాలీఫ్లవర్ 44, క్యాబేజి 34, క్యారెట్ 60 దొండకాయలు 30, బంగాళదుంపలు 30, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 70, అల్లం (పాతది) 100, బరబాటి 48, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 80, గోరుచిక్కుడు 36, దోసకాయలు 38, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 150, పొటల్స్ 62, కీరదోస 30, క్యాప్సికమ్ 80, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40, చిలగడదుంపలు 32, కంద 62, దేముడు చిక్కుడు 74, కొండఉసిరి 85, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడి కాయ 30, క్రరపెండలం 30, మామిడి అల్లం 74, బొప్పాయి 35, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్)
(వంద - రూ.లలో)

విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	115
ఫారం ధర	135
విత్ స్కిన్	234
స్కిన్‌లెస్	250



గంగవరం సమీపంలోని ప్రమాదకర మలుపు



వెంకన్నపాలెం జంక్షన్ వద్ద డేంజరస్ టర్నింగ్..

ప్రమాద ఘంటికలు.. ఆ మలుపులు

» ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా అంతే సంగతులు..

» హెచ్చరిక బోర్డులు సైతం లేకపోడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు

పెదగంట్యాడ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): పెదగంట్యాడ బీసీ రోడ్డు మహాత్మాగాంధీ జంక్షన్ నుంచి గంగవరం వరకు ఉన్న ప్రధాన రహదారిలో ఉన్న మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఈ రోడ్డు పొడవునా అనేక మలుపులు ఉండడంతో పాటు రహదారికి ఇరుపక్కలా పిచ్చిమొక్కలు, ముళ్ల పొందలు ఏపుగా పెరిగిపోయాయి. వీటివల్ల మలుపుల్లో ఎదురుగా వచ్చే వాహనాలు సమీపానికి వచ్చేంత వరకు గుర్తించలేని పరిస్థితి నెలకొంది. ఆయా మలుపుల్లో ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాల బారినపడాల్సిందే. ఇప్పటికే పలువురు ప్రమాదాల బారినపడి గాయాలపాలైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ మార్గంలో విద్యుత్ దీపాలు కూడా అంతంత మాత్రంగానే వెలుగుతుండడంతో రాత్రి వేళల్లో ఆయా మలుపుల వద్ద బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగించాల్సి వస్తుందని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారికే పెదగంట్యాడ పారిశ్రామికవాడ రోడ్డు, వెంకన్నపాలెం రోడ్డు, గంగవరం రోడ్డుకు అనుసంధానమై ఉన్నాయి. పలు ప్రైవేటు సంస్థల లాజిస్టిక్స్ గొడౌన్లు కూడా ఇదే మార్గంలో ఉన్నాయి. ఈ గొడౌన్లకు నిత్యం భారీ వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. గంగవరం, పల్లిపాలెం, జాలరిపల్లి పాలెం నిర్వాసిత కాలనీలకు చెందిన స్టీల్‌ప్లాంట్ కార్మికులు విధులకు వెళ్లి వచ్చేందుకు ఈ రహదారినే వినియోగిస్తుంటారు. నైట్ షిఫ్ట్‌లకు వెళ్లే వారితో పాటు ఆ సమయంలో షిఫ్ట్ దిగి వచ్చే ఉక్కు కార్మికులంతా ఈ మార్గంలోని మలుపుల వద్దకు వచ్చేసరికి భీతిల్లుతూ రాకపోకలు సాగిస్తున్నారు. ఈ మార్గంలో విద్యుత్ లైట్లు కూడా అంతంతమాత్రంగానే వెలుగుతుండడం.. కనీసం ప్రమాదకరమైన మలుపులు వద్ద రేడియం స్టిక్కర్లతో హెచ్చకిక బోర్డులను కూడా ఏర్పాటు చేయకపోవడం దారుణమని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ మార్గంలో వీధి లైట్లు పూర్తిగా వెలిగేలా చూడడంతో పాటు మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని పలువురు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అందరూ సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేసుకోవాలి

ఈపీడీసీఎల్ అధికారులు శ్యాంబాబు, బీకే నాయుడు

కూర్మన్నపాలెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ బిల్లులను తగ్గించుకోవాలంటే అందరూ విధిగా ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజనలో పథకంలో చేరి సోలార్ రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఏపీ ఈపీడీసీఎల్ జోన్-2 ఎస్ఈ శ్యాంబాబు, ఈఈ బీకె నాయుడులు కోరారు. కూర్మన్నపాలెంలో మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు, ఇంధన రంగంలో భారత్ స్వావలంబన సాధించే పయనించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆటోనగర్ ఏడీఈ రామకృష్ణ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా కేంద్రం అందించే సబ్సిడీ ద్వారా వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఒక కిలోవాట్ వ్యవస్థకు రూ.30 వేలు, రెండు కిలోవాట్ల వ్యవస్థకు రూ.60 వేలు, మూడు కిలోవాట్ల వ్యవస్థకు రూ.78 వేలను కేంద్రం నుంచి రాయితీ లభిస్తుందన్నారు. పెట్టుబడుల కోసం ఎటువంటి పూచీకత్తు లేకుండా తక్కువ వడ్డీకే రుణం తీసుకునే అవకాశాన్ని కూడా కేంద్రం కల్పిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈలు ఆర్‌వీ రామకృష్ణ, మధు, రుషికేశ్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అధికారులు



ఢిల్లీలో అవార్డు అందుకుంటున్న కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు

తిరుమల నగర్ కాలనీకి జలశక్తి అవార్డు

కూర్మన్నపాలెం, అక్టోబరు 22: జీవీఎంసీ 87వ వార్డు పరిధి తిరుమల నగర్ కాలనీకి జాతీయ స్థాయిలో వాటర్ అవార్డు (జలశక్తి అవార్డు) లభించింది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం జరిగిన ఐదో జాతీయ వాటర్ అవార్డు-2023 వేడుకల్లో కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, సోమన్న, తదితరుల చేతల మీదుగా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు జి.విశ్వేశ్వరరావు, పరమానందంలు అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు జలశక్తి కార్యదర్శులు దేవశ్రీ ముఖర్జీ, రాజీవ్ రంజన్ మిశ్రా, తదితరులు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జలశక్తి అవార్డు రావడానికి కాలనీ వాసుల సమష్టి కృషే కారణమన్నారు. ఎం.పరమానందం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధానికి తాము ఎంతో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

గాజువాకలో బీజేపీ క్రియాశీలక సభ్యత్వాలు ప్రారంభం

గాజువాక, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే మన దేశం బలమైన శక్తిగా ఎదుగుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర అన్నారు. గాజువాకలో మంగళవారం నిర్వహించిన బీజేపీ క్రియాశీలక సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం అంటే ఓ విశిష్టత సాధించిందని, అందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన కృషి కారణమన్నారు. రాష్ట్రంలో గాజువాక నియోజవర్గం పార్టీ కార్యక్రమాలను చేపట్టడంతో ముందుంటుందన్నారు. పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు శ్రీను, దీనంకొండ కృష్ణంరాజు, యల్లాజీరావు, లలిత, నాగేశ్వరరావు, పైడిరాజు, సొంబాబు, తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పైడితల్లమ్మ పండగ

ఆటోనగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 70వ వార్డు పరిధి శ్రీనివాస నగర్, ఎర్రగడ్డ కాలనీ, శ్రామిక నగర్ గ్రామాల ప్రజల ఇలవేల్పు పైడితల్లమ్మ పండగను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ఊరేగింపుతో కలశాలను ఆలయానికి తీసుకువచ్చి అమ్మవారికి సహస్ర కలశాభిషేకం, పంచామృతాభిషేకాలు చేశాక శోభాయమానంగా అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తొలేళ్ల ఉత్సవం, చండీ హోమం నిర్వహించారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అమ్మవారిని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బండారు సత్యారావు, బొడ్డేడ రమణ, కేవీఎస్ శంకరరావు, కేవీ సూరిబాబు, టీవీ కృష్ణ, రాము, గోవింద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

స్వధార్ హోమ్ నుంచి యువతి అదృశ్యం

పెందుర్తి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆదిత్యనగర్‌లో ఉన్న స్వధార్ హోమ్‌లో ఆశ్రయం పొందుతున్న ఓ యువతి అదృశ్యమైనట్టు నిర్వాహకులు పెందుర్తి పోలీసులకు మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు. సీఐ సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముంబైకు చెందిన యువతి సోనమ్ (24) ఐటీపీ కేసులో గత నెల 18న ఇక్కడికి వచ్చి స్వధార్‌లో ఆశ్రయం పొందుతున్నది. ఈ క్రమంలో ఆమె స్నానానికి వెళుతున్నట్టు చెప్పి గేటు దూకి పరారైంది. సీఐ ఘటనా స్థలాన్ని సందర్శించి హోమ్‌లో గల సీసీ కెమెరాల ఫుటేజీలను తిలకించి యువతి అదృశ్యమైనట్టు నిర్ధారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి బాలబాలిక ఖోఖో జట్లు ఎంపిక

అగనంపూడి, అక్టోబరు 22 (ఆంధ్రజోతి): రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని మండల విద్యాశాధికారులు దివాకర్, సాయి శైలజలు పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో లంకెలపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం విశాఖ ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 బాలబాలికల ఖోఖో జట్ల ఎంపిక పోటీలను నిర్వహించారు. వీటిని ప్రారంభించిన ఎంఈవోలు మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, ఉత్సాహం చురుకుదనం, ఆనందాన్ని కలిగించేందుకు క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుల ఎంపిక పోటీలను, బాలబాలిక జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారని ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు పేర్కొన్నారు.



గాజువాకలో పర్యటిస్తున్న శ్రీభరత్, విశ్వనాథన్, పల్లా శ్రీనివాసరావు, తదితరులు

విశాఖను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

ఎంపీ శ్రీభరత్

గాజువాక, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): విశాఖను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే కేంద్రం సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని ఎంపీ ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. మంగళవారం గాజువాక నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వీఎంఆర్డీఏ కమిషనర్ కె.విశ్వనాథన్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. వీఎంఆర్డీఏ కమిషనర్ మాట్లాడుతూ 'గాజువాకను అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాకలో మైదానాలను అభివృద్ధి చేయాలని, ఆధునిక పార్కులను, ఆడిటోరియంలను నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి, టీడీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు బలగ బాలునాయుడు, ఎండీ రఫీ, గంగరాజు, గోవిందరావు, డి.శ్రీనివాస్, కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

మెడికల్ టెస్ట్‌ల ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్

యాజమాన్యం స్పందించకపోతే 28న పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరిక



ఈడీ (వర్క్స్) కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

ఉక్కుటౌన్‌షిప్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల్లో 50 ఏళ్లు పైబడిన వారికి మెడికల్ టెస్ట్‌లు నిర్వహించాలని యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు, కార్మికులు మంగళవారం ఈడీ (వర్క్స్) కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను తొలగింపే లక్ష్యంగా ఉక్కు యాజమాన్యం ముందుకు సాగుతుందని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఉక్కు యాజమాన్యం అన్యాయంగా తొలగించాలని చూస్తుండడం దారుణమన్నారు. కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకపోయినా, సకాలంలో జీతాలు చెల్లించకపోయినా వారు విధులు నిర్వహిస్తున్నారన్నారు. 50 ఏళ్లు పైబడిన వారిలో నిర్వాసితులే అధికంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం ఉక్కు అధికారులకు వినతిపత్రం అందించడంతో పాటు మెడికల్ టెస్టులపై ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోకపోతే ఈ నెల 28న ప్రధాన పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక, నిర్వాసిత సంఘం నాయకులు శ్రీనివాసరాజు, సొంబాబు, ధర్మాల రామిరెడ్డి, రమణ అప్పారావు, వంశీ, గురునాథ్‌లతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

శారదా పీఠాధిపతి నగరం వీడి వెళ్లకుండా చూడండి

పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసిన తెలుగు శక్తి అధ్యక్షుడు బీవీ రామ్



సీఐకు ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న బీవీ రామ్

పెందుర్తి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి భూ బాగోతాలు వెలుగులోకి వస్తున్నందున ఆయన నగరం విడిచి వెళ్లిపోకుండా చూడాలంటూ తెలుగు శక్తి అధ్యక్షుడు బీవీ రామ్ పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన రాతపూర్వకమైన ఫిర్యాదును మంగళవారం సీఐ కేవీ సతీశ్‌కుమార్‌కు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బీవీ రామ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జగన్‌కు రాజగురువుగా వెలిగిన స్వరూపానందేంద్రకు దేశంలో ఏ పీఠాధిపతికి లేని హై సెక్యూరిటీని కల్పించి రూ.కోట్లలో ప్రజా ధనాన్ని వృథా చేశారనానరు. పీఠాధిపతి కోసం జగన్ భీమిలిలో రూ.15 ఎకరాల భూమిని కారుచౌకగా అప్పగించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం శారదా పీఠానికి కేటాయించిన భూములను రద్దు చేయడం ముదావహమన్నారు. అంతకుముందు శారదా పీఠంలో కొంత ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగిందని, దీనిపై విచారణ చేపట్టాలంటూ ఆయన తహసీల్దార్ ఆనంద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి



మృతి చెందిన మణికంఠ (ఫైల్)

మల్కాపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి కొత్త నక్కవానిపాలెం వద్ద ఈ నెల 18న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మజ్జి మణికంఠ (28) మృతి చెందినట్టు గాజువాక ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. కొత్తనక్కవానిపాలేనికి చెందిన మణికంఠ పిలకవానిపాలెంలో ఉన్న ధర్మాన టీవీఎస్ షోరూమ్‌లో ఈ నెల 14నే పనిలో చేరాడు. ఈ క్రమంలో 18వ తేదీన షోరూమ్ పని నిమిత్తం మరో వర్కర్ అయిన హేమంత్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. అయితే కొత్తనక్కవానిపాలెం వద్దకు వచ్చేసరికి వాహనం అదుపు తప్పి ఆగివున్న ఓ వ్యాన్‌ను బలంగా ఢీకొనడంతో వెనక కూర్చున్న మణికంఠ కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం కేజీహెచ్‌లో చేర్పించగా 20వ తేదీన మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. మణికంఠ బంధువు డి.సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాజువాక ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌ఎల్‌సీతో ఉక్కు కార్మిక సంఘ నాయకుల భేటీ

ఉక్కుటౌన్‌షిప్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘాల (బీఎంఎస్, టీఎన్‌టీయూసీ, డీఎస్‌ఈయూ, వీఎస్‌పీఈయూ, వీయూఎస్ఎస్, యూఎస్ ఈయూ) నాయకులు మంగళవారం రీజినల్ లేబర్ కమిషనర్ (సెంట్రల్)తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, టౌన్‌షిప్ వాసులకు పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని, హెచ్‌ఆర్‌ఏను పునరుద్ధరించాలని కోరారు. యాజమాన్య ప్రతినిధులు మాట్లాడుతూ ఈ నెల 27 తర్వాత బీఎఫ్ విభాగంలో ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత సమస్యలను పరిష్కరిస్తామని, విద్యుత్ చార్జీల అంశం కోర్టులో ఉన్నందున నిర్ణయం తీసుకోలేమని చెప్పారని కార్మిక నాయకులు పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, శ్రీనివాసనాయుడు, సింహాద్రి, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



కేంద్రంలోని సిబ్బంది, చిన్నారుల తల్లులతో మాట్లాడుతున్న గణబాబు

మల్కాపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 59వ వార్డు పరిధి మాజీ సైనికుల కాలనీలో పరిధి శాంతినగర్‌లో శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పశ్చిమ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు) మంగళవారం పరిశీలించారు. ఎంతో దారుణంగా ఉన్న ఈ కేంద్రం పొరపాటున కూలిపోతే పిల్లల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారంటూ అంగన్‌వాడీ కేంద్రం సిబ్బందిని ప్రశ్నిస్తూనే.. తక్షణమే ఈ కేంద్రాన్ని ఇక్కడ నుంచి మార్చాలని ఆదేశించారు. అలాగే కొత్త భవనం నిర్మాణానికి, శాంతిగిరి కాలనీలో రిటెయినింగ్ వాల్స్‌తో పాటు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట అధికారులు కుమారి, జి.శ్రీలత, వరలక్ష్మి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్‌నాయుడు, తదితరులు ఉన్నారు.